VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
+91(40) 27628104, 27674007
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com
QEAC No. E334

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 348, పేజీలు - 08

గురువారం, ఏప్రిల్ 4, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఖైదీల నుండి కేజ్రీవాల్‌కు ముప్పు

### - తీహార్ జైల్లో హైఅలర్ట్

- రెండో నంబరు జైలులో సీఎం అరవింద్ కేజ్రీవాల్
- గతంలో అదే సెల్‌లో ఖైదీల మధ్య గ్యాంగ్ వార్
- కోర్టుకు నివేదిక అందజేసిన తిహార్ జైలు అధికారులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మనీల్యాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు తిహార్ జైల్లో ముప్పు పొంచి ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జైల్లోని కొందరు ఖైదీలు పాపులర్ అయ్యేందుకు ఆయనపై దాడి చేసే అవకాశం ఉందని నిఘా వర్గాలు అంచనా వేశాయి. ప్రస్తుతం కేజ్రీవాల్ ఉన్న రెండో నెంబరు జైల్లో గతంలో హత్యలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. 2021లో శ్రీకాంత్ రామస్వామి అనే ఖైదీని గ్యాంగ్ వార్‌లో హత్యచేశారు. ఢిల్లీలోని వసంత్ విహార్ వద్ద 2015లో జరిగిన ఓ హత్య కేసులో

6లో

## బీజేపీ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ గేట్లెత్తలేదా.?

### - రేవంత్ ఆ సాహసం చేయలేరా.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్‌లో చేరికల కోసం తాము గేట్లెత్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పెద్ద ఎత్తున నేతల్ని చేర్చుకుంటున్నారు. వారంతా బీఆర్ఎస్ నేతలే. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటామని ప్రకటిస్తున్నారు కానీ భారతీయ జనతా పార్టీ జోలికి వెళ్లడం లేదు. కనీసం ఆ ప్రస్తావన తీసుకురావడం లేదు. కానీ కోమటిరెడ్డి తెచ్చారు. అలా కోమటిరెడ్డి బీజేపీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటామన్న ప్రకటన చేసిన తర్వాత బీజేపీ వైపు నుంచి చాలా తీవ్రమైన స్పందన వచ్చింది. వెంటనే కాంగ్రెస్‌లో అందరూ సైలెంట్ అయిపోయారు. అంటే బీజేపీ ఎమ్మెల్యేలకు గేట్లెత్తే ధైర్యం లేనట్లేనా.?

**- చేరుతామని వచ్చిన కొంత మంది బీజేపీ ఎమ్మెల్యేలు**

సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బీజేపీ తరపున గెలిచారు. కొద్ది రోజుల కిందట ఆయన రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వక భేటీ అయ్యారు. కాంగ్రెస్ సానుభూతిపరులు బీజేపీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరేందుకు వచ్చారని చెప్పలేదు. ప్రచారం చేయలేలదు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అలా భేటీ అయితే.. ఇంకేముంది చేరిపోయినట్లేనని ప్రచారం చేశారు. అదే సమయంలో ఎన్నికల ముందు వరకూ కాంగ్రెస్‌లో ఉండి బీజేపీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచిన మహేశ్వర్ రెడ్డి మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ లోకి వస్తానని చెప్పారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. కానీ ఆయన ఆసక్తిని కాంగ్రెస్ లైట్ తీసుకుంది. బీజేపీలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మాత్రమే ముఖ్యమైన పార్టీలు. అయితే వీటిల్లో అత్యంత బలహీనంగా ఉన్న పార్టీగా బీజేపీ అనే చెప్పుకోవాలి. కానీ బీజేపీని టచ్ చేసే ధైర్యం మాత్రం మిగిలిన రెండు పార్టీల్లో కనబడటం లేదు. ఓడిపోయిన తరవాత బీఆర్ఎస్‌కు అలాంటి ఆలోచనే ఉండదు. ఎంఎల్ఏలను, సీనియర్ నేతలను లాక్కోవడానికి సీరియస్ రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ బీజేపీ జోలికి మాత్రం వెళ్ళటంలేదు. బీజేపీ నేతల్లో ఎవరైనా తమంతట తాముగా బయటకు వచ్చేసినా చేర్చుకునేందుకు ఆలోచిస్తున్నాయి. టిక్కెట్ దక్కలేదని బీజేపీ నుంచి జితేందర్ రెడ్డి బయటకు వస్తే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు కానీ పోటీ చేసేందుకు టిక్కెట్ మాత్రం ఇవ్వడానికి ధైర్యం చేయలేకోయారు.

**- బీజేపీ ఎమ్మెల్యేల జోలికెళ్తే.. హెచ్చరించినట్లే అవుతుందా.?**

దీనికి కారణం ఏమిటంటే జాతీయస్థాయిలో బీజేపీ చాలా బలంగా ఉండటమే. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడిని చూసే బీజేపీ జోలికెళ్ళటానికి పై కాంగ్రెస్ పార్టీ జంకుతోందని అనుకోవచ్చు. ఇపుడున్న బీజేపీ ఒకప్పటి వాజ్ పేయి, అద్వాని నాయకత్వంలోని పార్టీ కాదని అందరికీ తెలుసు. మోడీ, అమిత్ షా ధ్వయం దేశంలో ప్రతిపక్షాలన్నవి లేకుండా చేయాలని శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రయత్నాల్లో కొంతవరకు సక్సెస్ అవుతున్నారు. వీళ్ళ

6లో

## డబుల్ సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధం

### - మీరు సిద్ధమేనా.?

- సభకు వచ్చిన వారిని ప్రశ్నించిన జగన్
- ఓ వైపు విశ్వసనీయత, మరోవైపు మోసం, నిర్ణయం మీదే
- ఇన్ని కుట్రలు కుతంత్రాలు అవసరమా?



**చిత్తూరు (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు మోసానికి మారుపేరని నమ్మితే నట్టేట ముంచేస్తారని, వైసిపి అధినేత ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు బైపాస్ లో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన ఈ ఎన్నికలు జగన్ కు చంద్రబాబుకు జరుగుతున్న యుద్ధం కాదని, ప్రజలను మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధమని

6లో

## ఏ హీరోయిన్‌తో సంబంధం లేదు

### - కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో తాము అధికారంలో ఉన్నప్పుడు ఎవర్నీ బెదిరించలేదని ఏ హీరోయిన్‌తో తనకు సంబంధం లేదన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రెస్‌మీట్ పెట్టిన ఆయన ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు. తెలంగాణలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వాటిని పట్టించుకోని సీఎం ఫోన్ ట్యాపింగ్‌పై దృష్టి పెట్టారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఫోకస్ చేయాల్సింది ఫోన్ ట్యాపింగ్‌పై కాదని వాటర్

6లో

## మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దాం

- కష్టపడండి.. కలిసికట్టుగా ముందుకు సాగండని పిలుపు
- మెదక్‌లో పార్టీకి పూర్వవైభవం తీసుకుని వద్దామన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ఎంతో ప్రతిష్ఠాత్మకమని ఈ స్థానంలో పార్టీని గెలిపించి పూర్వవైభవం తీసుకువద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ ముఖ్య

6లో

## ఎస్బీ ఆర్గానిక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

- మేనేజర్ సహా ఆరుగురు కార్మికులు మృతి
- సీఎం రేవంత్ దిగ్భ్రాంతి




**సంగారెడ్డి (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సంగారెడ్డి జిల్లాలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ అగ్ని

6లో

## అవును నేను పశుపతినే, శివుడినే

### - జగన్‌కు చంద్రబాబు కౌంటర్



**చిత్తూరు (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ మదనపల్లె సభలో తనను పశుపతి అనడంపై చంద్రబాబు ప్రజాగళం సభలో కౌంటర్ ఇచ్చారు. ఆ మాట విని నవ్వుకున్నానని తెలిపారు. తనను పశుపతి అనడం పట్ల తానేమీ ఆశ్చర్యపోలేదని, పశుపతి అంటే ప్రపంచాన్ని శివుడు అని వివరించారు. అందుకే తాను శివ అవతారం ఎత్తాను అని చంద్రబాబు పేర్కొన్నారు. “నన్ను పశుపతి అనడాన్ని అంగీకరిస్తున్నా ప్రపంచాన్ని రక్షించడానికి ఆ శివుడు విషాన్ని కూడా గొంతులో పెట్టుకున్నాడు. ఐదేళ్లుగా మీరు చూస్తున్నారు నన్ను అనేక మాటలు అన్నారు, మిత్రుడు పవన్ కల్యాణ్ ను అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అవన్నీ భరించాను, ఎన్నో అవమానాలు పడ్డాను. కానీ ఒకే పట్టుదల, ఒకే ఆలోచన మళ్లీ తెలుగుజాతిని కాపాడుకోవాలి. ప్రజలను చైతన్యపరిచేందుకు తాను ప్రజాగళం చేపడితే, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం చూసి నేనే చైతన్యవంతుడ్ని అవుతున్నా” అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచకాలు జరుగుతున్నాయని, కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులతో ఏపీలో అస్తవ్యస్తంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ నిలబడాలి, రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్న ఉద్దేశంతో మేం ముగ్గురం కలిసి మీ ముందుకు వచ్చాం అని చంద్రబాబు పొత్తుల గురించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కూటమిదే గెలుపు అని, నూటికి నూరు శాతం మనమే గెలుస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీని ఓడించి బంగాళాఖాతంలో

6లో

## ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఈడీ నజర్.?

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
- కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ నజర్
- డబ్బులు చేతులు మారటంతో ఫోకస్ పెట్టిన ఈడీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. కేసు లోతుల్లో వెళ్లేకొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ చేయటమే కాదు టాస్క్‌ఫోర్స్

6లో

## న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండండి

- మంత్రి కొండా సురేఖతో పాటు ముగ్గురు కాంగ్రెస్ నేతలకు నోటీసులు
- తన పరువుకు నష్టం కలిగించేవిధంగా ఆరోపణలు చేశారన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మంత్రి కొండా సురేఖతో పాటు మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువునష్టం దావా నోటీసులు పంపించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా నిరాధారమైన వ్యాఖ్యలు చేశారని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ ఇప్పటికే డిమాండ్ చేశారు. లేకపోతే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొంటూ మంత్రి కొండా సురేఖతో పాటు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సిరిసిల్ల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డికి కేటీఆర్ నోటీసులు

6లో

## తైవాన్‌లో భారీ భూకంపం

### - 9 మంది మృతి, 900 మందికి గాయాలు

- తైవాన్ దక్షిణ ప్రాంతంపై విరుచుకుపడిన భూకంపం
- పలు దీవులకు సునామీ హెచ్చరికలు చేసిన జపాన్
- తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తైవాన్‌లో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటలకు తైవాన్ దక్షిణ ప్రాంతంలో 7.4 తీవ్రతతో భారీ భూకంపం సంభవించినట్టు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. దక్షిణాన హౌలెన్ నగరానికి 18 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్టు తెలిపింది. భూమికి

6లో

# పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి

## - జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ - తూర్పు నియోజకవర్గ ఎన్నికల సిబ్బందితో సమీక్ష

**విశాఖపట్టణం ( ప్రశ్న న్యూస్ ) :** విశాఖపట్నంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల క్రతువులో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బందికి అందజేసే పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై సంబంధిత అధికారులు అవగాహన కలిగి ఉండాలని కింది స్థాయి సిబ్బందికి తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ ఎన్నికల సిబ్బందితో బుధవారం సాయంత్రం తన ఛాంబర్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం, శిక్షణ సదస్సులు తదితర అంశాలపై కింది స్థాయి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గురువారం జరిగే తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ అనంతరం ఆయా నియోజకవర్గాలకు సిబ్బందిని కేటాయిస్తారని దాని ప్రకారం శిక్షణ సదస్సుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 10, 11వ తేదీల్లో తొలి విడత శిక్షణ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. మే నెల 5వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని.. ఆ క్రమంలో ఇప్పటి నుంచే ప్రణాళికలు రచించుకోవాలని సన్నద్ధం కావాలని



అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమన్వయంతో వ్యవహరించాలని చెప్పారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని స్థాయిల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఈవీఎంల వినియోగం, హెూం ఓటింగ్ పై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో



తూర్పు నియోజకవర్గ ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో ప్రజాదరణ రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తుంది

**- మళ్ళీ వైసిపి ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు**

**- 34 వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి ఝాన్సీ, ఎమ్మెల్యే వాసుపల్లి**

**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం లో వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ధర్మానికి అధర్మానికి...నీతికి అవినీతికి... పెత్తందారులకు పేదలకు జరుగుతున్న యుద్ధంలో ప్రజల



గుండెచప్పుడు జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఉంటారని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి రోడ్డు షో ప్రచార యాత్ర కు బొత్స ఝాన్సీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమెతోపాటు నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, వైసీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్ ప్రచారంలో ప్రసంగించి ఓటర్లను ఆకట్టుకున్నారు. 34 వార్డులో అచ్చిమ్మపేట వద్ద రోడ్డు షో ప్రారంభమై డాల్ఫిన్ రోడ్డు మీదగా 75 అడుగుల రోడ్డు వయా భూపేష్ నగర్ జెండా



చెట్టు, లక్ష్మీదేవి పేట నేతాజీ నగర్ ప్రాంతాలలో ప్రచారం చేశారు. ఈమేరకు బొత్స ఝాన్సీ మాట్లాడుతూ ప్రచారంలో అడుగడుగునా హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతుంటే వైసిపి ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వాసం రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ కుమార్ అంటే మొదటి ప్రథమ గణపతి వరాలు ఇచ్చే మాదిరిగా ఇక్కడి ప్రజలకు ఏ కష్టమొచ్చినా వారి గడప వద్దకు వెళ్లి సమస్య తీర్చే నాయకుడు అంటే ఎంతో అభిమానం చూపిస్తుండడం దక్షిణ నియోజకవర్గం గెలుపుకు చిహ్నం అన్నారు. విశాఖ ఆడపడుచు గా తనని కూడా ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకుంటే జగనన్న ప్రభుత్వంలో పాత పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ 34వ వార్డులో రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజీ, నూతన హాస్పటల్ నిర్మాణం, కళ్యాణ మండపాలు, సామాజిక భవనాలు తోట పద్మావతి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగే అన్నారు. తనకు మళ్ళీ ఒక ఛాన్స్ ఇచ్చి, బొత్స ఝాన్సీ కి మనమంతా అఖండ మెజార్టీతో గెలిపించుకుంటే కొండంత అండగా ఉంటామని వెల్లడించారు. జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఆయన ఎన్నో బటన్లు నొక్కి రూపాయి లంచం లేకుండా ప్రజల ఖాతాల్లోకి లక్షల కోట్ల రూపాయలు చేర్చారన్నారు. 2024 ఎన్నికల్లో రుణం తీర్చుకునే అవకాశం గా ప్రజలు మా కోసం మే 13 ఎన్నికల్లో రెండు బటన్లు నొక్కాలని అవి ఒకటి ఎంపీ కి, మరొకటి ఎమ్మెల్యే కి ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించుకొని జగనన్నకు కానుకగా అందజేయాలని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు.

# శ్రీశైలం కైలాసద్వారం వద్ద ఏర్పాట్ల ను పరిశీలించిన ఈఓ పెద్ది రాజు

**- ఉగాది మహెూత్సవాలు 06.నుండి 10. వరకు అయిదు రోజులపాటు నిర్వహింపబడనున్నాయి.**

**- ఈ ఉత్సవాల సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు పాదయాత్రతో క్షేత్రాన్ని చేరుకుంటున్నారు.**

**- దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవాలని కూడా భక్తులకు సూచించారు.**

**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** అందుకే కాలిబాటలో అటవీశాఖ, వైద్యఆరోగ్యశాఖ మొదలైన శాఖల సమన్వయముతో పలు ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా కైలాసద్వారం వద్ద భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేయడం కైలాసద్వారం వద్ద భక్తులు సేద తీరేందుకు వీలుగా విశాలమైన తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేయబడింది. కైలాసద్వారానికి నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతోంది. ముఖ్యంగా కైలాసద్వారం నుండి భీమునికొలను వరకు తాత్కాలిక పైప్లైన్ ద్వారా మంచినీరు అందజేయబడుతున్నాయి. ఈ ఏర్పాట్ల పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి కైలాసద్వారం మరియు భీమునికొలను మెట్లమార్గం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు.కాగా ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా కార్యనిర్వహణాధికారివారు కైలాసద్వారం వద్ద కన్నడ స్వచ్ఛందసేవకులు నిర్వహిస్తున్న అన్నదాన శిబిరాన్ని పరిశీలించారు. దాతలు నిర్వహిస్తున్న ఈ అన్నదాన నిర్వహణకు దేవస్థానం పూర్తి సహాయసహకారాలు అందిస్తోంది. ముఖ్యంగా అన్నదాన నిర్వహణకు చలువపందిర్లు ఏర్పాటు, మంచినీటిసరఫరా, మజ్జిగ సరఫరా, విద్యుద్దీకరణ మొదలైన ఏర్పాట్లను దేవస్థానం చేయడం జరుగుతోంది.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి అన్నదాన నిర్వాహకులతో మాట్లాడుతూ



తప్పనిసరిగా శుచీశుభ్రతలను పాటించాలన్నారు. ముఖ్యంగా ఆహారపదార్థాలపై ఎప్పటికప్పుడు మూతలు పెడుతుండాలన్నారు. ఇంకా మాట్లాడుతూ కైలాసద్వారం వద్ద తగినంత పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి చెత్తా చెదారాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలని దేవస్థానం పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ఈ ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా కార్యనిర్వహణాధికారి కాలిబాటతో వచ్చే పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించారు. కాలిబాటలోని ఏర్పాట్ల గురించి భక్తులను అడిగి



తెలుసుకున్నారు. భక్తులు అందరు కూడా ఆయా ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.అదేవిధంగా దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవాలని కూడా భక్తులకు సూచించారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, నీటిసరఫరా విభాగం సహాయ ఇంజనీరు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# జేరిపెటి జైపాల్ కు సన్మానం

**- పాల్గొన్న చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి**

**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ను వారి నివాసంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ బుధవారం స్వయంగా ఆయన్ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చేవెళ్ల ఎంపీ.అభ్యర్థి గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఘన విజయాన్ని సాధించుకునేందుకు ముందుకు వెళదామని నాయకుడు కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మైనారిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్ యుఐ డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమానికి జవసత్వాలు ఊదిన వెంకటస్వామి కాకా మనవడే గడ్డం వంశీ.





**మంథని (ప్రశ్న న్యూస్ )**పువ్వు పుట్టగానే పరిమళం వెదజల్లినట్టుగా బడుగు బలహీనవర్గాల అత్యంత పేదరికముతో బాధపడుతున్న కుటుంబములో పుణ్య దంపతులకు అక్టోబరు 5,1929 సంవత్సరములో జన్మించిన వ్యక్తి వెంకటస్వామి ఆయన ముద్దు పేరు కాకా . ఆయన జీవిత భాగస్వామి కళావతి. ఆ ఇద్దరి పుణ్య దంపతులకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు వీరిని సత్ప్రవర్తన క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించి దేశ ఔన్నత్యానికి పాటుపడే విధంగా కుటుంబాన్ని తీర్చిదిద్దిన కరుడుగట్టిన కాంగ్రెస్ వాది కాకా . స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీని స్ఫూర్తిగా తీసుకొని 12 సంవత్సరాల వయసులో వివిధ ఉద్యమ లలో పాల్గొన్నారు.కాకా స్ఫూర్తిని తీసుకొని గడ్డం వంశీ రాజకీయ రణరంగంలో సేవా దృక్పథంతో నేటి రాజకీయ సమీకరణాల, సమకాలిక పరిస్థితుల దృష్ట్యా కాకా ఆశయాల అడుగుజాడల్లో ప్రజలకు సేవ చేయడం కోసం పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుండి బరిలో నిలిచిన యువకిశోరం గడ్డం వంశీ. కాకా అనతి కాలములోనే దళిత జన ఉద్ధరణకై కాంగ్రెసులో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులుగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో వివిధ హెూదాలలో పనిచేస్తూ కార్మిక పోరాటాలలో తనదైన ముద్ర వేస్తూ నీతి నిజాయితీగా నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను అనుసరిస్తూ ప్రజా పోరాటాలలో ప్రజల కొరకు జీవితాన్నే అంకురార్పణ చేసిన మహెూన్నత శక్తి గుడిసెల వెంకటస్వామి. ఇలాంటి కుటుంబంలో పుట్టి కాకా గారి రాజకీయాలను పునికి పుచ్చుకొని రాజకీయ రంగ ప్రవేశం చేసిన యువతేజం గడ్డం వంశీ. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొని ముషీరాబాద్ దగ్గర పోలీస్ కాల్పుల్లో బుల్లెట్ గాయలతో దెబ్బలు తిన్న కార్యశీలుడు.కాక ప్రజల కొరకు నిరంతరం పరితపించిన కుటుంబంలో పుట్టిన కాకా మనవడే గడ్డం వంశీ. హైదరాబాదులో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి కొన్ని వేల కుటుంబాలకు గుడిశవాసుల పోరాట నిర్మాణంలో దేశాన్ని ఆకట్టుకునే విధంగా నారాయణగూడ. కావాడిగూడ బంజర హిల్స్. గగన్ మాల్. కేబీఆర్ పార్క్. బేగంపేట్ తదితర ప్రాంతాలలో పేద ప్రజల తరఫున సంపాదించుకునే సొంత గూడు సంపాదించుకొని తోడ్పడిన గొప్ప వ్యక్తి దళిత బాంధవుడు ఏడు సార్లు పార్లమెంటు సభ్యునిగా మూడుసార్లు మంత్రిగా ప్రజల మన్ననలతో ఓటమి ఎరుగని కార్యశీలుడు కాకా . కార్యసిద్ధిలో భాగంగానే వివేక పుణ్య దంపతులకు జన్మించి ఉన్నత ఆశయాల కోసం ఉన్నత చదువులు చదివి నేటి రాజకీయ మార్పులకు సమూలమైన మార్పు తీసుకురావడం కోసమే ప్రజల తరఫున కార్య సాధకుడిగా ప్రజలకు సేవ చేసేందుకే నన్ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపండి .

# రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి...

**మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య**



**మంథని (ప్రశ్న న్యూస్ )** రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని డివిజన్ కన్వీనర్ ఎరుకల రమేష్ లు కోరారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహనీయుల మాసోత్సవాల్లో బాగంగా ఏప్రిల్ 02 నుంచి 08వరకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అయితే భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందిస్తే మన దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకున్నామన్నారు. కానీ ఈనాడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అయి పోతున్నాయని వాపోయారు. స్వేచ్ఛగా జీవించే మాట్లాడే హక్కును కోల్పోతున్నామని, ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రజలను కులాలుగా మతాలుగా విడగొట్టి మనువాద వారసత్వాన్ని అమలు చేస్తుందని వారు ఆరోపించారు.ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, పీడిత సామాజిక వర్గాలను సంఘటిత పరిచి రాజ్యాంగాన్ని రక్షిస్తూ మనువాద పాసీజాన్ని పాతర వేయడానికి జాతీయ మాలమహానాడు బాధ్యతగా రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యంగ రక్షణ యాత్రను చేపట్టిందన్నారు. ప్రజాస్వామిక వాదులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఈ యాత్రకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని వారు కోరారు. అదే విదంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నా గడ్డం వంశీ అభ్యర్థిత్వాన్ని మాలలందరు బలపర్చి పార్లమెంట్ ఎన్నికల్లో వంశీ గెలుపుకు సహకరించాలని వారు కోరారు. అలాగే మాల కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్బాబుకు ఈసందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రెసిడెంట్ జంజర్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు అప్పాల పోచమల్లు, నాయకులు బడికల లింగన్న,దాసరి గట్టయ్య, బడికెల మనోజ్, పొనగంటి రమేష్, జంజర్ల చందర్, జంజర్ల శ్రవణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు మీద పుట్ట.మధు, కొప్పుల.ఈశ్వర్ చిల్లర ఆరోపణలు మానుకోవాలి బర్ల.రాజు

**ఒక్క సారి వేడెక్కిన పెద్దపల్లి రాజకీయాలు**



**మంథని (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలో ఎంత మంది రైతులు చనిపోయారో వాళ్ల కుటుంబం సభ్యులను సచివాలయానికి తీసుకురావాలి గత సంవత్సరం ఆగస్టు సెప్టెంబర్ వర్షపాతం నమోదు మీద మంత్రి చేసిన వ్యాఖ్యలు 100 శాతం నిజం దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి.కేవలం పార్లమెంటు ఎన్నికల్లో ఉనికిని చాటుకోవడానికి తప్పుడు లెక్కలతో రైతులను మభ్యపెడుతున్నారుకాంగ్రెస్ పార్టీ రైతుపక్ష పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్, సంపూర్ణ రైతు రుణామాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ వర్షా పాతం మీద తప్పుడు పత్రాలు చూపించడం కాదు దమ్ముంటే కొప్పుల.ఈశ్వర్,పుట్ట.మధులు ఇద్దరు కూడా తమ ఆస్తుల పైన శ్వేత పత్రం విడుదల చేయాలి.గత పది సంవత్సరాలు రైతులను వడ్ల కొనుగోలు లో తరగు, తేమ పేరిట ఎన్ని ఇబ్బందులలకు గురి చేసిందో తెలంగాణా రైతాంగానికి తెలుసు.

ఏ ఒక్క రోజు కూడా రైతుల గురించి మాట్లాడని మీరు కాళేశ్వరం బ్యాక్ వాటర్ ద్వారా రైతుల పంటలు మునిగితే స్పందించని కొప్పుల, పుట్ట మధు తమ రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు తర్వలోనే మీ ఇద్దరి అక్రమాలు మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని ఒక ప్రకటనలో బర్ల.రాజు చెప్పారు

# పూలను వండుదాం..





క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్?వర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను



అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.

**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో నూనె పోసి కాగాక,



క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి



చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి,



మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి నిమ్మరసం వేసి మరోమారు కలపాలి తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.



సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళ్లు, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి˜అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి˜జీలకర్ర



జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి˜కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో పచ్చిమిర్చి,



అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.



# అజర్‌బైజాన్ - అర్మేనియా సంఘర్షణ

## 3వ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా....!

1988లో రష్యా విడిపోయిన తరువాత ఏర్పడిన రెండు స్వతంత్ర దేశాలైన అజర్‌బైజాన్ మరియు అర్మేనియా (ఆర్ట్సాక్ రిపబ్లిక్‌తో కలిసి)ల మధ్య వివాదాస్పద 'నగోర్నో – కరాబఖ్' సరిహద్దుల్లో ఆనాడు ప్రారంభమైన భీకర సైనిక సంఘర్షణ నేటి వరకు జరుగుతూనే ఉన్నది. ప్రస్తుతం అజర్‌బైజాన్ (దేశ జనాభా ఒక కోటి) పక్షాన టర్కీ, సిరియన్ ఆర్మీ, ఇరాన్ మరియు ఇజ్రాయిల్ దేశాలు అండగా నిలిచాయి. అదే విధంగా అర్మేనియా (దేశ జనాభా 3 లక్షలు) పక్షాన రష్యా మరియు సిరియన్ అర్మేనియన్లు అండగా ఉన్నారు. దీర్ఘకాలంగా రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల 27 సెప్టెంబర్ 2020 నుండి తీవ్ర ఘర్షణ మరోసారి నగోర్నా – కరాబఖ్ సరిహద్దు వద్ద ప్రారంభమైంది. యుద్ధ వాతావరణం తీవ్రరూపం దాల్చగా రెండు పక్షాలు వారి వారి దేశాల్లో మార్షల్ చట్టం అమలు చేస్తూ కర్ఫ్యూ విధించడం సంఘర్షణ తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ విషమ పరిస్థితిని గమనిస్తున్న ఐక్యరాజ్యసమితి రెండు దేశాలు సంఘర్షణ మార్గాన్ని వీడి, చర్చలను జరుపాలని సూచిస్తున్నది. నేడు అర్మేనియాలో 65,000 సైనికబలం మరియు అజర్‌బైగాన్‌లో 66,950 సైనికబలం ఉన్నది. 1988 నుండి నేటి వరకు ఇరుపక్షాలలో కలుపుకొని 40,000 వరకు ప్రాణ నష్టం జరగడం విచారకరం. ఈ తీవ్ర సంఘర్షణ వెనుక రష్యా – టర్కీ మరియు ఇరాన్ – ఇజ్రాయిల్‌ల మధ్యగల విభేధాల హస్తం కూడా ఉన్నదని అర్థం అవుతోంది. ఈ భీకర పోరులో రెండు దేశాలు అపార సైనిక నష్టాలను చవిచూచాయని తెలుతోంది. జూన్ 2020 నుండి రెండు పక్షాల మధ్య తీవ్ర యుద్ధం జరుగుతూ, అపార నష్టాలను మిగులుస్తోంది. ఇరు పక్షాలు హెవీ ఆర్టిలరీ, ఆర్మర్డ్ వార్‌ఫేర్, యుద్ధ ట్యాంకులు మరియు డ్రోన్ వార్‌ఫేర్‌లకు సర్వసన్నద్ధంగా ఉంచారని తెలుస్తున్నది. 27 సెప్టెంబర్ నుండి నేటి వరకు (04,అక్టోబర్) అజర్‌బైజాన్ మరియు అర్మేనియా పక్షం మధ్య భీకర పోరు జరుగుతూనే ఉంది. ఈ పోరులో అజర్‌బైగాన్ పక్షాన 2,290 మంది సైనికులు అమరత్వం పొందగా, 21 సాధారణ పౌరులు మరణించగా, 3,600 మంది గాయపడ్డారని అంచనా. దీనికి తోడుగా 247 యుద్ధ ట్యాంకులు, 13 యుద్ధ హెలీకాప్టర్లు, 11 ఎయర్ క్రాఫ్టులు, 39 ఆర్మడ్ ఎక్విప్‌మెంట్ ధ్వంసం అయ్యాయి. అర్మేనియా పక్షాన 2,300 సైనికులు ప్రాణ త్యాగం, 14 మంది సాధారణ పౌరుల మరణాలు జరిగాయి. వీరితో పాటు 200 ట్యాంకులు, 110 మిలటరీ వాహనాలు, 228 ఆర్టిలరీ వ్యవస్థలు, 5 ఆయుధ కేంద్రాలు, 50 ఆంటీ–ట్యాంక్ వెపన్స్ మరియు 300 వాయు రక్షణ వ్యవస్థలు ధ్వంసం కావచ్చని తెలుస్తోంది. 1994 నిర్ణయం ప్రకారం కాల్పుల విరమణతో యుద్ధ వాతావరణం తాత్కాలికంగా సద్దుమనిగింది. అర్మేనియా జనాభా అధికంగా ఉన్న నగోర్నో–కరాబఖ్ సరిహద్దు ప్రాంతం అంతర్జాతీయ గుర్తింపు ప్రకారం అజర్‌బైజాన్ భూభాగమే అయినప్పటికీ ప్రస్తుతం ఆర్ట్సాక్ రిపబ్లిక్ అదీనంలో ఉన్నది. ఈ భూభాగం కోసం మూడు దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య సంఘర్షణలు తరుచుగా జరుగుతూనే ఉన్నాయి. ఐరాస అంతర్జాతీయ మధ్యవర్తిత్వం కూడా సమస్యకు సరైన పరిష్కారాన్ని చూపలేక పోయింది. కాలక్రమంలో పలు మార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి 2016 మరియు జూన్ 2020ల్లో అజర్‌బైగాన్ – అర్మేనియా పక్షాల మధ్య సరిహద్దుల్లో తీవ్ర సంఘర్షణలు జరిగాయి. ఈ వివాదాలను ఆసరాగా చేసుకొని టర్కీ, సిరియా, ఇరాక్ మరియు గ్రీస్‌లు తమ స్వార్థ ప్రయోజనాలతో అగ్నికి ఆజ్యం పోస్తూనే ఉన్నాయి. అర్మేనియా దేశానికి పరోక్షంగా అమెరికా మద్దత్తు ఉందంటున్నారు.

ఈ దేశానికి ఆయుధ సరఫరా చేసే దేశాలుగా చైనా, ఇండియా, ఉక్రేన్, గ్రీస్, సెర్బియా, జోర్డన్‌లు ఉన్నాయి. అజర్‌బైగాన్‌కు ఆయుధ సరఫరా చేసిన దేశాలలో ఇజ్రాయిల్, టర్కీ, కెనడా, జెక్ రిపబ్లిక్, బెలారస్ లాంటివి ఉన్నాయి. అజర్‌బైజాన్ ముస్లిం దేశంగా మరియు అర్మేనియా క్రిస్టియన్ దేశంగా పేరును పొందాయి. పరిమాణంలో రెండు దేశాలు చాలా చిన్నవిగా కనిపించినప్పటికి, వీటి మధ్య భీకర పోరు ఇలాగే కొనసాగితే ప్రపంచ దేశాలు తటస్థ స్థితిని వీడి ఏదో ఒక పక్షం చేరాల్సి రావచ్చు.

అదే జరిగితే యుద్ధ తీవ్రత పెరుగుతూ, 3వ ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం కొట్టిపారేయలేమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందిగ్ధ స్థితిలో అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా ఐరాస సకారాత్మక చొరవతో సరిహద్దు వివాదాలను పరిష్కరిస్తూ, విశ్వశాంతిని నెలకొల్పే ప్రయత్నాలు సఫలం చేయాలని ఆశిద్దాం.

# ముప్పు ముంగిట వన్యప్రాణులు

వన్యప్రాణులు ముప్పు ముంగిట మనుగడ సాగిస్తున్నాయి. వాటికి సహజ ఆవాసాలైన అడవులను స్వార్థపరులైన మనుషులు ఆక్రమించుకుంటూ ఉండటంతో అవి ఆవాసాన్నే కాదు, అర్ధంతరంగా ఆయువునూ కోల్పోతున్నాయి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో భూమ్మీద మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. ఇదే కాలంలో వన్యప్రాణుల జనాభా మూడింట రెండు వంతులకు పైగా తగ్గిపోయింది. కొన్ని జాతుల వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఇంకొన్ని అంతరించిపోయే దశలోకి చేరుకున్నాయి. ఇదే రీతిలో వన్యప్రాణులు మరింతగా కనుమరుగైతే, పర్యావరణ సమతుల్యత దారుణంగా దెబ్బతిని, ఆ పరిస్థితి మనుషుల మనుగడకే ముప్పుగా మారే ప్రమాదం లేకపోలేదు.

వన్యప్రాణుల మనుగడకు సంబంధించి ఇటీవల విడుదలైన 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' నివేదిక ఆందోళన కలిగించేదిగా ఉంది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యుడబ్ల్యుఎఫ్) ఇంటర్నేషనల్, జువాలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ సహకారంతో 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్'%--%2020 తన నివేదికను రూపొందించింది. భూగోళంపై నివసించే సమస్త వన్యప్రాణులనూ ఇందులో లెక్కలోకి తీసుకోకపోయినా, వెన్నెముక గల 4000 వేల వన్యజంతువుల జాతులను పరిగణనలోకి తీసుకుంది. వీటి సంఖ్య 1970 నాటితో పోల్చితే 2016 నాటికి సగటున 68 శాతం మేరకు తగ్గిపోయింది. వ్యవసాయ విస్తరణ, అడవుల నరికివేత పెరగడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తినట్లు 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' వెల్లడించింది. కోట్లాది సంవత్సరాలుగా భూమిపై మనుగడ సాగిస్తున్న వన్యజీవులు కేవలం అర్ధశతాబ్ది వ్యవధిలోనే ఈ స్థాయిలో తగ్గిపోవడమంటే, ఈ పరిణామాన్ని రెప్పపాటు కాలంలో సంభవించిన మార్పుగా పరిగణించాలని డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ మార్కో లాంబెర్టిని అభిప్రాయపడ్డారు.

**బార్బరీ లయన్, బాక్ట్రియన్ ఒంటె**


**ఎందుకు ఈ పరిస్థితి..?** గడచిన అర్ధశతాబ్ది కాలం లోనే వన్యప్రాణుల సంఖ్య ఇంత దారుణంగా తగ్గిపోవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. ఇదే కాలంలో మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. మనుషుల వినిమయం అంతకు మించి పెరిగింది. డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇంటర్నేషనల్ చెబుతున్న ప్రకారం%--% భూమికి గల తన సహజ వనరుల పునరుత్పాదక శక్తితో పోలిస్తే, 1970 సంవత్సరానికి ముందు వరకు మానవుల పర్యావరణ అడుగుజాడలు తక్కువగానే ఉండేవి. అందువల్ల మనుషులు అటవీ సంపదను వాడుకుంటూ వచ్చినా, అప్పట్లో అంతగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడైతే మనుషులు భూమికి గల సహజ వనరుల పునరుత్పాదన సామర్థ్యానికి మించి ఒకటిన్నర రెట్లు ఎక్కువగా సహజ వనరులను ఇష్టానుసారం వాడేసుకుంటున్నారు.

గడచిన యాభై ఏళ్లలో భారీగా పెరిగిన పరిశ్రమలు అడవులను, గడ్డిభూములను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చేయడం గణనీయంగా పెరిగింది. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, తరచుగా అడవుల్లో చెలరేగుతున్న కార్చిచ్చులు వన్యప్రాణులను వేగంగా హరించేస్తున్నాయి. ప్రస్తుతం భూమిపైనున్న స్థలభాగంలో మూడోవంతు, మంచినీటి వనరుల్లో నాలుగింట మూడువంతులు కేవలం ఆహార ఉత్పాదన కోసమే వినియోగమవుతున్నాయి. మనుషులు మనుగడ సాగిస్తున్న భూమిపై ఈ పరిస్థితి ఉంటే, సముద్రాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. సముద్రాల్లోని మత్స్యవనరులను మనుషులు వినియోగించుకోవాల్సిన దాని కంటే 75 శాతం అదనంగా వినియోగించుకుంటున్నారు.

**కరీబియన్ మాంక్ సీల్, టాస్మానియన్ టైగర్**

కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం భూమిపైనున్న వన్యప్రాణులు కొన్ని ప్రాంతాల్లో మరింత వేగంగా కనుమరుగైపోతున్నాయి. ముఖ్యంగా మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో గడచిన యాభై ఏళ్లలో వన్యప్రాణుల సంఖ్య ఏకంగా 94 శాతం మేరకు తగ్గిపోయింది. ఇలాంటి పరిణామం కచ్చితంగా మన ప్రపంచంపై ప్రభావం చూపుతుందని లాంబెర్టిని హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న నలభై స్వచ్ఛంద సంస్థలు, విద్యా పరిశోధన సంస్థలు వేర్వేరుగా జరిపిన అధ్యయనాల్లోని సమాచారాన్ని క్రోడీకరించుకుని, 'లివింగ్ ప్లానెట్' తన నివేదికలోని సమాచారాన్ని సవరించుకుని, ఇటీవలే దానిని విడుదల చేసింది.ఈ నివేదికను 'ద నేచర్' జర్నల్ ప్రచురించింది. ఇందులో వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలన్నీ తక్షణమే చేపట్టవలసిన చర్యలను కూడా సూచించింది. "ఈ పరిస్థితిపై మనం తక్షణమే స్పందించాలి. జీవ వైవిధ్యం నాశనమవుతున్న వేగంతో పోల్చుకుంటే, ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల వల్ల మొదలైన జీవ వైవిధ్య పునరుద్ధరణ వేగం చాలా తక్కువగా ఉంటోంది. ఇక ఏమాత్రం జాప్యం చేసినా మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. జీవ వైవిధ్యాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావాలంటే కొన్ని దశాబ్దాల కాలం పట్టవచ్చు" అని 'లివింగ్ ప్లానెట్' అధ్యయనంలో పాల్గొన్న పరిశోధకుడు డేవిడ్ లీక్లీర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**వేటాడి చంపేస్తున్నారు** అరుదైన వన్యప్రాణులను సైతం వేటగాళ్లు వేటాడి చంపేస్తున్నారు. ఇదివరకటితో పోలిస్తే, మాంసం కోసం



వన్యప్రాణుల వేట గత యాభయ్యేళ్లలో గణనీయంగా పెరిగింది. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 లక్షల టన్నుల వన్యప్రాణుల మాంసం అక్రమ మార్కెట్లకు తరలుతోంది. కేవలం బ్రెజిల్‌లోని అమెజాన్ అడవుల నుంచి 2 వేల కోట్ల డాలర్ల (రూ.1.47 లక్షల కోట్లు) విలువ చేసే వన్యప్రాణుల మాంసం ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతోంది. వ్యక్తిగత లగేజీల్లో దాచి ఇలా తరలిస్తుండగా పారిస్ ఎయిర్‌పోర్టులో ఏటా పట్టుబడే వన్యప్రాణుల మాంసం 260 టన్నుల వరకు ఉంటోంది. ఇక మిగిలిన అంతర్జాతీయ విమానాశ్రయాలకు, నౌకాశ్రయాలకు చేరుతున్న మాంసం ఏ పరిమాణంలో ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

**ఇవి ఇప్పటికే అంతరించాయి** అడవుల నరికివేత, కార్చిచ్చులు, కాలుష్యం, వేట తదితర కారణాల వల్ల ఇప్పటికే చాలా వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగై పోయాయి. గడచిన వందేళ్లలో దాదాపు 500 జాతులకు చెందిన జంతువులు, పక్షులు అంతరించిపోయాయి. గోల్డెన్ టోడ్ (బంగారు వన్నె కప్ప), రామచిలుకల జాతికి చెందిన కరోలినా పారాకీట్, కోడి జాతికి చెందిన హీత్ హెన్, కంగారు తరహా జాతికి చెందిన టాస్మానియన్ టైగర్, పెద్దపులుల్లో ఒక జాతి అయిన కాస్పియన్ టైగర్, కరీబియన్ మాంక్ సీల్, ఖడ్గమృగం జాతికి చెందిన వెస్టర్న్ బ్లాక్ రినో, పింటా ఐలాండ్ తాబేలు, సింహాల జాతిలో అరుదైన బార్బరీ లయన్, షోంబర్క్ జింకలు వంటివి గత వందేళ్లలోనే ఉనికిలో లేకుండా పోయాయి.

**క్లౌడెడ్ చిరుతపులి, పంగోలిన్** భారత్‌లో వన్యప్రాణుల పరిస్థితిగడచిన శతాబ్ద కాలంలో మన భారత్‌లో కూడా కొన్ని జంతువులు పూర్తిగా కనుమరుగైపోయాయి. వాటిలో చిరుత జాతికి చెందిన ఇండియన్ చీతా, అడవి దున్నల జాతికి చెందిన ఇండియన్ అరోక్, సుమత్రా ఖడ్గమృగాలు, శివాతెరియం (దీనిని శివుడి వాహనంగా భావించేవారు) వంటి భారీ జంతువులు సైతం అంతరించిపోయాయి. భారత్‌లో నెలకొన్న పరిస్థితులు వన్యప్రాణుల మనుగడకు నానాటికీ ప్రమాదకరంగా మారుతున్నాయి. వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రభుత్వం 1972లో వన్యప్రాణుల పరిరక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చినా, మాంసం కోసం, జంతు శరీర భాగాల కోసం వన్యప్రాణుల వేట జరుగుతూనే ఉంది.చట్ట ప్రకారం వన్యప్రాణుల వేట, తరలింపు వంటి చర్యలను శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తున్నా, వేటగాళ్లు వీటిని బేఖాతరు చేస్తూ, యధేచ్ఛగా వన్యప్రాణులకు ముప్పు తెచ్చిపెడుతున్నారు. జీవవైవిధ్యం గల దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోని 6.5 శాతం వన్యప్రాణులు భారత్‌లోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గల స్తన్యజీవుల్లో 7.6 శాతం, పక్షిజాతుల్లో 12.6 శాతం భారత్‌లో కనిపిస్తాయి. భారత్‌లో ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్న వాటిలో పెద్దపులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, నక్షత్ర తాబేళ్లు వంటివి ఉంటున్నాయి.చర్మం కోసం, పంజా, గోర్లు, ఇతర శరీర భాగాల కోసం వేటగాళ్లు పెద్దపులులను వేటాడుతున్నారు. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పెద్దపులి శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉంది. దంతాల కోసం ఏనుగులను, కొమ్ముల కోసం ఖడ్గమృగాలను పొట్టన పెట్టుకుంటున్నారు. వీటిని గృహాలంకరణలుగా వాడటంపై రకరకాల నమ్మకాలు ప్రచారం ఉండటంతో వీటికీ గిరాకీ ఎక్కువగానే ఉంటోంది. ఫెంగ్‌షుయి నమ్మకాల కారణంగా కొన్ని దేశాల్లో నక్షత్ర తాబేళ్లను పెంచుకుంటున్నారు. సాధారణంగా వీటిని సజీవంగానే విదేశాలకు తరలిస్తుంటారు చైనా, మలేసియా, ఇండోనేసియా వంటి దేశాల్లో పులులు, ఖడ్గమృగాల శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉండటంతో అక్రమ మార్గాల గుండా వీటిని తరలిస్తున్నారు. ఇదివరకటి కాలంలో అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు ఉచ్చులు, మామూలు తుపాకులు ఎక్కువగా వాడేవారు. ఇటీవలి కాలంలో భారీ జంతువులను వేటాడటానికి అధునాతనమైన తుపాకులతో పాటు కొందరు పశు వైద్యులు జంతువులకు శస్త్రచికిత్సలు చేసేటప్పుడు వాడే మత్తుమందులు, విషం సైతం వినియోగించి, జంతువులను మట్టుబెడుతున్నారని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ది కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) వెల్లడించింది. భారతీయ ఖడ్గమృగాలు (ఇండియన్ రినో) ఒకప్పుడు పాకిస్తాన్, భారత్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ భూభాగాల్లో విరివిగా కనిపించేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 2,500 లోపే ఉండటంతో అతి అరుదుగా మాత్రమే కనిపిస్తున్నాయి

# ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షునిగా.అర్కెల ప్రవీణ్ కుమార్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మెదక్ పట్టణం టిఎన్జీవో భవన్లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కష్టపడి పని చేసే ప్రతి వ్యక్తికి ఎమ్మార్పీఎస్ లో సముచిత స్థానం దక్కుతుందని.జాతి కోసం మరియు వర్గీకరణ కోసం నా సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.నాపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్షునిగా యెన్నిక చేసినందుకు మండల, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు.నూతన నాయకత్వం గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని భవిష్యత్తులో ఎస్సీ వర్గీకరణ కోసం కట్టుబడి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులుమెదక్ జిల్లాలోని మండల, జిల్లా, రాష్ట్ర, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే పి ఓ, ఏ పీ ఓ సిబ్బందికి శిక్షణ కోసం ఉద్దేశించిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారంక్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గానికి సంబంధించి మెదక్ పట్టణంలోని తారకరామా నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పిఓ, ఏపీఓ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారుపోలింగ్ విధుల్లో పాల్గొనే పీఓ లు, ఏపీఓ లు,లకు పోలింగ్ విధులు, నిర్వహణపై ఎన్నికల నిబంధనల మేరకు పకడ్బందీగా శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. మెదక్ నియోజకవర్గం సంబంధించి ప్రోసిడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు మొత్తం-577 మంది, నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి 464 పిఓ, ఏపీఓ శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 4, 6 వ తేదీల్లో పీఓ లు, ఏపీఓ లకు ఉదయం నుండి సాయంత్రం వరకు, శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారుశిక్షణ కేంద్రాలకు వచ్చే సిబ్బందికి భోజన సదుపాయం, త్రాగునీటి సదుపాయం కల్పించాలని, కేంద్రాల్లో హెల్త్ క్యాంపులు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టర్ ఆర్డీవో రమాదేవి తాసిల్దార్ శ్రీనివాస్ డిఎస్ఓ రాజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్, రామాయంపేట తాసిల్దార్రజని కుమారి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ పార్టీ నేతలతో తహసిల్దార్ల తో ఆర్డీవో సమావేశం,

## మంథని ఆర్డిఓ హనుమా నాయక్



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గ రాజకీయ పార్టీ నేతలతో బుధవారం ఆర్డీవో కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఇండియా ద్వారా లోక్ సభ ఎన్నికలు, 2024 షెడ్యూల్ జారీ చేయడం జరిగిందని, షెడ్యూల్ ప్ర కారం తేది. 18.04.2024 నుండి 25.04.2024 వరకు రిటర్నింగ్ అధికారి, 02- పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటరి నియోజకవర్గము %ఛ% కలెక్టర్ కార్యాలయము, పెద్దపల్లి యందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. రాష్ట్రం అంతట తేది. 13.05.2024 నాడు లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తదుపరి తేది. 04.06.2024 నాడు దేశ వ్యాప్తంగా కౌంటింగ్ నిర్వహించ పడుతుంది అని తెలిపారు లోక్ సభ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడానికి, మంథని నియోజకవర్గం లో ఎలక్షన్ ఖర్చుల వివరాలను పర్యవేక్షించడానికి, జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి ద్వారా, (3) ప్లైయింగ్ స్క్వాడ్ టీం లను, చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పర్యవేక్షించే విధంగా (3) స్టాటిక్ సర్వేలన్స్ టీం లను, వీడియో వీవింగ్ టీం, వీడియో సర్వేలన్స్ టీం, ప్రతీ మండలానికి ఒక మాడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఆఫీసర్ ను పోలింగ్ స్టేషన్ ల యొక్క పర్యవేక్షనకై (37) సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా అన్ని టీం లు వారి వారి విధులను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమావేశాలు, ర్యాలీలకై రాజకీయ పార్టీలు ముందస్తుగా తమ ద్వారా అనుమతి తీసుకోవాలని, కనీసం (2) రోజుల ముందుగానే ఆన్లైన్ ద్వారా వివిధ పోర్టల్ లో దరఖాస్తు సమర్పించాలని కోరారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అధిగామంచినట్లు తమ దృష్టికి వస్తే, సి-విజిల్ ఆప్ ద్వారా ఆన్లైన్ లో కాల్ సెంటర్ నెంబర్ 1950 కి ఫోన్ ద్వారా పిర్యాదు చేయవచ్చని తెలిపారు. పిర్యాదు అందిన వెంటనే సదరు ఎఫ్.ఎస్.టి సిబ్బంది తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో బాగంగా, ప్రతీ తహసిల్దారు తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ లను తనిఖీ చేస్తున్నారని ప్రతీ బి.ఎల్.ఓ. ద్వారా అర్హులైన 85 పై వయసు గల వయోవృద్ధుల ఓటర్లకు, పి.డబ్లు.డి. ఓటర్లకు ఫారం 12డి లను నిభందనల మేరకు అందజేయడం జరిగిందని అర్హులైన ఓటర్లనుండి తహసిల్దార్లు ఫారం %--% 12డి లను తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా, ఆర్డిఓ హనుమాన్ నాయక్ మాట్లాడుతూ, తేది. 08.02.2024 నాటికి తుది ఓటర్ల జాబితా క్రమము మంథని నియోజకవర్గములో మొత్తం ఓటర్లు (2,39,108) ఉండగా, ఇందులో మహిళలు :1,21,820, పురుషులు :1,17,271, ట్రాన్స్ జెండర్ : 17 మంది ఓటర్లు గా నమోదు అయినట్లు గా తెలిపారు. అంతేకాకుండా, జిల్లా కలెక్టరు,. ఆదేశాల అనుసారం పోలింగ్ కేంద్రాలలో నియోజక వర్గములోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కొరకై ఎలక్షన్ కమీషన్ ద్వారా సూచించ బడిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉండే విధంగా, ప్రతీ తహసిల్దారు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మంథని నియోజకవర్గం లోని అన్నిపోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను ఒక్కొక్క బూత్ కు ఒక ఏజెంట్ ను పార్టీ నుండి నియమించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి సి.పి.ఐ, సి.పి.ఐ.ఎం బిఎ స్పి నాయకులు (10) మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు మాత సామరస్యానికి ప్రతీక

## - మాజీ మంత్రి షబ్బీర్ అలీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని మాదాపూర్ డివిజన్ ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ, మైనార్టీ శాఖల ప్రధాన సలహాదారులు,మాజీ మంత్రి ముహమ్మద్ షబ్బీర్ అలీ,చేవెళ్ల ఎంపీ డాక్టర్.జి.రంజిత్రెడ్డి, ఎంబీసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ లు హాజరయ్యారు. ఈ మేరకు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూరా పండ్లను తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. తర్వాత నేతలంతా కలిసి సహపంక్తిలో వారితో కలిసి భోజనం చేశారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ 40 రోజుల పాటు అతి పవిత్రమైన ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి అల్లాహ్ ధ్యానంలో ఆధ్యాత్మిక చింతనలో ఉంటారన్నారు.వారికి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇఫ్తార్ విందుల ఏర్పాటు వల్ల మత సామరస్యం పెంపొందడం తో పాటు దైవ చింతన, ప్రార్ధనల పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నేడు మత సామరస్యానికి,గంగా జమున తహజీబ్కు వేదికగా నిలిచిందని ఈ సందర్భంగా తెలిపారు. సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తోందని, ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్నట్లు చెప్పారు.లౌకికవాదాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# కేటీఆర్ కు మతి భ్రమించింది

## దమ్ముంటే మీరు దేవుడి పేరు మీద ఓట్లు అడుక్కోండి..

## బీజేపి నాయకురాలు ఎం. రాజేశ్వరి



**మెట్టుగూడ(ప్రశ్న న్యూస్)** బీజేపీ దేవుడి పేరుతో ఊరూర తిరుగుతూ ఓట్లు అడుక్కుంటుందని రాముడికి బీజేపీకి ఏమి సంభందం అని మల్కాజిగిరి బహిరంగ సభలో కల్వకుంట్ల ట్యాపింగ్ రావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. మెట్టుగూడలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ సభలో హిందుగాళ్ళు బొందుగాళ్ళు అంటే బిఆరెస్ ను బొందపెట్టిన విషయం కేటీఆర్ గుర్తెరగాలి అన్నారు . బీజేపీ పార్టీ ఆవిర్భావించిన మొదటి నుండి రామాలయ నిర్మాణాన్ని ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచామని అలాంటప్పుడు బీజేపీకి, మోడీకి, మర్యాద పురుషోత్తముడు శ్రీరామునికి బరాబరి సంబంధం ఉంటుందని శ్రీరాముడు బీజేపీ పార్టీకి అంతర్జాతీయ అధ్యక్షులు అని సీతామాత బీజేపీ అంతర్జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు అని లక్ష్మణుడు బీజేపీ అంతర్జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు అని హనుమంతుడు బీజేపీ అంతర్జాతీయ యువమోర్చ అధ్యక్షులు అని ఆది జాంబవంతుడు దళితమోర్చా అంతర్జాతీయ అధ్యక్షులు అని శభరిమాత గిరిజన మోర్చా అంతర్జాతీయ అధ్యక్షులు అయినప్పుడు బీజేపీకి మోడీకి రాముడితో సంభందం ఉంటుందని ఘాటుగా స్పందించారు.నిజంగా బిఆరెస్ పార్టీకి దమ్ముంటే కాశీలో ఉన్న శివుడి పేరు మీద మధుర లో ఉన్న కృష్ణుడు పేరు మీద ఓట్లు అడుక్కుంటే బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని వాటిని బిఆరెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరుచుకుని ఎన్నికలకు వెళ్లిన తమకు అభ్యంతరం లేదన్నారు..రాముణ్ణి నమ్ముకుంటే పొట్టనిండదు అన్న కేటీఆర్ అల్లాను, ఏసును కూడా నమ్ముకుంటే పొట్ట గడవదు అని ఎందుకు అనలేదని ప్రశ్నించారు.యాదాద్రి నరసింహ దేవాలయం పునరనిర్మాణం అయిన ఖర్చును పెట్టుబడితో పోల్చిన కేటీఆర్ కు మసీదులకు, చర్చీలకు ఇచ్చే నిధులను పెట్టుబడులతో పోల్చే దమ్ముందా అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా బిఆరెస్ పార్టీ నాయకులు ఓటుబాంక్ రాజకీయాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు.

# దళితల భూమిలో బరితెగించిన బిల్డర్

## నిద్రపోతున్న సచివాలయం టౌన్ ప్లానింగ్ సెక్రటరీ

## షాట్ పోల్ తో అక్రమ కమర్షియల్ నిర్మాణం

## చోద్యం చూస్తున్న జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు



**విశాఖపట్నం( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం పెందుర్తి మండలం చిన్న ముసిరివాడ మెయిన్ రోడ్డు మీద విశాల్ మార్ట్ ఎదురుగా అక్రమ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతున్నది ఈ నిర్మాణానికి సంబంధించి జీవీఎంసీ వారి దగ్గర నుంచి ఎటువంటి అనుమతులు లేవు అనుమతుల కోసం ప్లాన్ పెట్టాము అన్నారు ప్లాన్ షార్ట్ ఫోల్ లో ఉంది బి.ఏ. నెం.1086/3705/బి/జెడ్ 8/సీడీఏ/2023 పై అనుమతి ఉన్నట్టు చెప్తున్నారు.ఆ భూమిని గతంలో దళితుల కోసం ఇచ్చిన స్థలం లో అంత పెద్ద నిర్మాణానికి అనుమతి ఎలా వచ్చింది ? ఏ విధంగా అనుమతిని ఇచ్చారు ? అసలు గృహనివాసం కొరకు వున్న దళితుల స్థలం లో షాపింగ్ నిర్మాణం కోసం అనుమతిని ఎలా ఇచ్చారు.? అన్న ప్రశ్న అక్కడ స్థానికులలో వినిపిస్తుంది. కాని ఆ యొక్క నిర్మాణానికి ఎటువంటి అనుమతిలేదు ఆ అనుమతి కోసం పెట్టిన ప్లాను షార్ట్ ఫాల్ లో వుంది అయిన ఆ అక్రమ నిర్మాణాన్ని అపవలసిన సచివాలయం టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ కి దానిపై ఎన్ని పిరియాదులు వచ్చిన ఎటువంటి చర్యలు ఇంతవరకు తీసుకోలేదు.జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి వచ్చిన వారు కొడ మాకు ఎటువంటి సంబంధంలేదు అన్నట్టుగా చోద్యం చూస్తూ చూసిచూడనట్టు వున్నారు.జీవీఎంసీ ఖజానకు రావలసిన సొమ్ము రాకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అపవలసిన అధికారులే చాప కిందా నిరుల చూసిచుడని విధంగా ఉండటం ఓకే గమనార్హకం గా వుంది.ఇంత బహిరంగం గా దర్జాగా బరితెగించి బిల్డర్లు అక్రమ నిర్మాణాలు చేస్తుంటే అడ్డుకోవలసిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అనేదానిపై అనేక సందేహాలకు వస్తున్నాయని అక్కడ వున్న ప్రజలలో ఊహాగణాలు వినిపిస్తున్నాయి.అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన అధికారులు మౌనంగా ఉండటం వెనక అర్థం వారికి అందవలసిన ముడుపులు లక్షలలో చేతుల మార్పిడి పెద్దేత్తున అంది ఉంటాయని అందువలనే అక్కడ అంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న దానిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా మౌనం గా ఉండిపోయారు అని అక్కడ స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్న అధికారులపై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకొని ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# విశాఖ సిపి ని కలిసిన వికలాంగుల నెట్వర్క్

- దేశంలోనే మొదటిసారిగా దివ్యాంగుల కోసం సిపి వినూత్న ప్రక్రియ
- అభినందనలు తెలిపి సత్కరించిన జాతీయ వికలాంగుల నెట్వర్క్ బృందం



**విశాఖపట్నం ( ప్రశ్న న్యూస్ )** విశాఖపట్నం లో సీపీ ని కలిసి భారత దేశంలోనే మొట్ట మొదటి సారిగా దివ్యాంగుల కోసం విశాఖ సిటీ పోలీసులు వినూత్న ఆలోచనలతో రూపొందించిన "దిశ - దివ్యాంగ్ సురక్షా" హెల్ప్ లైన్ సేవల విధానం గురించి విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ ఐ.పి.ఎస్. పలు వికలాంగ సంఘం ప్రతినిధులకు వివరించారు. ఈ మేరకు బుధవారం విశాఖ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో తనను కలిసిన జాతీయ వికలాంగుల నెట్వర్క్ మరియు పూర్ణమిధం సంఘం ప్రతినిధులతో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా సి.పి మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్ట మొదటి సారిగా విశాఖ నగరంలో దివ్యాంగుల కోసం ముఖ్యంగా బదిరులు, అంధుల కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా ఒక హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేశామని,ఇందులో దివ్యాంగులకు అర్థం అయ్యేట్టుగా నిపుణులతో పాటు సైన్ విధానం ద్వారా దివ్యాంగులు చేసిన పిర్యాధుపై కంట్రోల్ రూం వెంటనే స్పందిస్తుందని తెలిపారు.ఇందుకు గాను ఒక ప్రత్యేక ప్రింటర్ ను ఏర్పాటు చేసి,అందులో ఇంగ్లీష్ లో టైప్ చేస్తే అవతలి అంధులైన వారికి బ్రెయిలీ లిపి ద్వారా తీసుకున్న చర్యల గురించి వెంటనే వారికి అందిస్తామని తెలిపారు.విశాఖ నగరంలో "దిశ దివ్యాంగ్ సురక్ష" హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి రెండు వాట్సాప్ నంబర్ల ద్వారా ప్రతి నెలలో రెండు సార్లు అంటే నెలలో రెండవ తేదీన తర్వాత 15వ తేదీన గంట పాటు "డయల్ యువర్ సి.పి." కార్యక్రమంలో సి.పి.,నిపుణులు స్వయంగా పాల్గొని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఈవ్ టీజింగ్,ఇతర నేరాలపై కూడా ఫిర్యాదు చేస్తే సత్వరమే చర్యలు తీసుకుంటున్నామని,జాతీయ వికలాంగుల చట్టం 2016 మేరకు దివ్యాంగులు ఫిర్యాదు చేస్తే పలు చోట్ల సెక్షన్ 92 ప్రకారం వెంటనే ఎఫ్. ఐ.ఆర్. లు చేశామని తెలిపారు. ఈలాంటి విధానం దేశంలోనే మొట్ట మొదటి సారిగా విశాఖ నగర పోలీసులు అమలు చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ వికలాంగుల నెట్వర్క్ ప్రతినిధులు మరియు విశాఖకు చెందిన పూర్ణమిధం సంఘం ప్రతినిధులు తమ వికలాంగులు చేస్తున్న ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని,ప్రతి పోలీస్ స్టేషన్ లో కూడా దివ్యాంగులు నేరుగా ప్రవేశించి స్థానిక పోలీస్ అధికారులను కలిసే విధంగా ప్రత్యేక ఏర్పాట్లతో పాటు,ర్యాంపు ల నిర్మాణం చేపట్టాలని,2016 జాతీయ వికలాంగుల చట్టం ప్రకారం వికలాంగులకు చేయూత నిచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సి.పి. స్వయంగా తయారు చేసుకున్న రెండు వీడియో లను వికలాంగ సంఘం ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.కాగా భారత దేశంలోనే మొట్ట మొదటి సారిగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్, ఐ.పి.ఎస్. దివ్యాంగుల కోసం చేస్తున్న కృషిని సంస్థల ప్రతినిధులు అభినందించి వారిని శాలువాతో సత్కరించి,జ్ఞాపికలను అందజేశారు. సి.పి కూడా తమ సిటీ పోలీస్ శాఖ తరపున సంస్థ ప్రతినిధులకు జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో జాతీయ వికలాంగుల నెట్వర్క్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ నల్గొండ శ్రీనివాసులు, సంస్థ ప్రతినిధి ఇనుముల సతీష్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ జీలకర్ర రమణ, పూర్ణమిధం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావ్య పూర్ణిమ, వైజాగ్ వాలంటీర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సతీష్ తదితరులతో పాటు పలు వికలాంగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయండి

## ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి




**ఓజిలి (ప్రశ్న న్యూస్)** నాయుడుపేట తుమ్మూరు హైవే పక్కన గురువారం జరిగే మైదానంలో జరగబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేపట్టునటువంటి మేమంతా సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి ప్రజలకు, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువత పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో రేపు(గురు వారం) నాయుడుపేట తుమ్మూరు హైవే పక్కన జరిగే "మేమంతా సిద్ధం"బహిరంగ సభను విజయ వంతం చేయాలని ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి ఓజిలి మండల ప్రజలకు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలకు పిలుపు నిచ్చారు.పేదలకు పెత్తందారు లకు మధ్య జరిగే యుద్ధంలో పేదల పక్షాన నిలబడే ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అందురు అండగా నిలబడాలని,2024 జరిగే ఎన్ని కల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంజీవన్నను ఎమ్మెల్యేగా, జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆమె ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమాన్ని కన్వీనర్లు, వైసీపీ నాయకులు సచి వాలయ,కన్వీనర్లు, గృహసారధులు ,ప్రజా ప్రతినిధులు, వైసీపీకార్య కర్తలు, అభిమానులు, మహిళలు యువత పాల్గొని మేమంతా సిద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మహిళలకు ,యువతకు ,పిలుపునిచ్చారు.

# అన్ని వృత్తులలోకెల్లా ఉత్తమమైంది ఉపాధ్యాయ వృత్తి

## -డాక్టర్ దాసి నాగరాజు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** అన్ని వృత్తులలో కెల్లా ఉత్తమమైంది ఉపాధ్యాయ వృత్తి అని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. మంగళవారం నిజాంపేట్లోని రాయల్ మోడల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి తల్లిదండ్రులకు మంచి పేరు అదేవిధంగా దేశానికి మంచి కీర్తి తీసుకురావాలని, మీలో నుండే ప్రజలకు సేవ చేసే ప్రభుత్వ అధికారులు, ఐఏఎస్లు, ఐపీఎస్లు రావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పాఠశాల అద్యాపక సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు దేశం యొక్క కీర్తిని కూడా వివరించి చెప్పాలని, అప్పుడే పిల్లల్లో దేశభక్తి పెరుగుతుందని, అది మంచి సమాజానికి దోహదపడుతుందని తెలిపారు. మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పుతున్నటువంటి రాయల్ మోడల్ స్కూల్ పాఠశాల యాజమాన్యాన్ని డాక్టర్ దాసి నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పురుషోత్తం రెడ్డి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జోసెఫ్, రాయల్ మోడల్ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసి ఝాన్సిరాణి, కె. పర్వీన్ అద్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

**మేమంతా సిద్ధం సభను విజయవంతం చేద్దాం**

**ఓజిలి మండలం నుంచి భారీగా తరలి రావాలి**

**జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు**



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** జగనన్న ద్వారానే సుపరిపాలన సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పిటిసి సభ్యులు, వైకాపా సీనియర్ నేత గుంటమడుగు రవీంద్ర రాజు తెలిపారు. రేపు గురువారం నాయుడుపేటలో జరిగే మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభకు ఓజిలి మండలం లోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జడ్పిటిసి సభ్యులు, వైకాపా సీనియర్ నేత గుంటమడుగు రవీంద్ర రాజు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమాయత్తంలో భాగంగా ప్రజలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మమేకమవుతూ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజల మద్దతును కూడగడుతున్నా రన్నారు. ఈ క్రమంలో మేమంతా సిద్ధం ద్వారా బస్సు యాత్రను రేపు గురువారం నాయుడుపేట లో మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభను సీఎం జగన్ మోహన్ రెడ్డిరానున్నట్లు తెలిపారు.. గురువారం మధ్యాహ్నం నాయుడు పేటకు బస్సు యాత్ర ద్వారా చేరుకుని తుమ్మూరులో నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రాంతానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేరుకుంటారన్నారు. ఈ బహిరంగ సభలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధంలో పేదల పక్షాన నిలబడిన తనపై జరుగుతున్న కుట్రలను తెలియజేయను న్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి పాలన మళ్లీ అందించేం దుకు మీ ముందుకు వస్తున్న జగనన్నను ప్రజలందరు నిండుమనస్సుతో ఆశీర్వదించి మరోసారి గెలిపించాలని కోరారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడెప్పుడు చూద్దా మని ప్రజలంతా ఆతృతతో ఎదురు చూస్తున్నారన్నారు. ఐదేళ్లలో తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుని చెప్పిన మాట ప్రకారం పథకాలన్నింటిని అందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయనకు తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పేదలకు మంచి జరుగుతుంటే చంద్రబాబు నాయుడు ఓర్వలేక పోతున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నుడా ప్రజలు ఆశీర్వదించాలని అత్యధిక మెజార్టీతో గెలిపి సులూరుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు

# ధాన్యం కొనుగోళ్లపై అవగాహన సదస్సు

- నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.
- ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి.
- ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కోనుగోలు చేయాలి.
- షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి.



**ములుగు(ప్రశ్న న్యూస్)** వెంకటాపూర్ మండలాల ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఏ వో విజయ్ చంద్ర , డి సి ఓ సర్దార్ సింగ్, బాల స్వామి ఆడిషనల్ డి ఆర్ డి ఎ, రవికుమార్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, ఎల్ డి యం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక సంస్కరణలకు సృష్టికర్త మన్మోహన్ సింగ్!

**న్యూ ఢిల్లీ ఏప్రిల్ 3 :** ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక పరిస్థితిని కొత్త పుంతలు తొక్కించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దాదాపు 33 ఏళ్ల తర్వాత రాజ్యసభ సభ్యుడిగా పదవీవిరమణ చేస్తున్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్ కొత్త మలుపు తిరిగింది. 2004 మే 22న ప్రధాని పదవి చేపట్టి పదేళ్లపాటు 21వ శతాబ్దిలో దేశాన్ని ముందుకు నడిపించిన విద్యావేత్త మన్మోహన్ సింగ్. బెస్ట్ పార్లమెంటేరియన్ గా ప్రశంసలు అందుకున్న మేధావి ఆయన. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 33 ఏళ్ల రాజ్యసభ పదవీ కాలం ముగిసింది. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై ప్రధాని పదవిని చేపట్టిన మన్మోహన్, ఆ పదవిలో పదేళ్ళు కొనసాగారు. 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుత పాకిస్తాన్ లోని పంజాబ్ చక్వాల్ లో జన్మించిన మన్మోహన్ సింగ్ 1958లో కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఆర్థికశాస్త్రం చదివి 1962లో ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో డాక్టరేట్ పూర్తి చేశారు. చండీగఢ్ పంజాబ్ యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లలో ప్రొఫెసర్ గా పనిచేశారు. 1976-80 మధ్య రిజర్వ్బ్యాంక్ డైరెక్టర్ గా, 1982-1985 మధ్య ఆర్ బీఐ గవర్నర్ గా సేవలందించారు.ఆసియా అభివృద్ధి బ్యాంక్ లోనూ గవర్నర్ హోదాలో పనిచేశారు. ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ గా, యూజీసీ చైర్మన్ గా, ప్రధాని ఆర్థిక సలహాదారుగా ఎన్నో బాధ్యతలు వహించారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నసమయంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మన్మోహన్ సింగ్.. ఆర్థికరంగంలో తనకు గల అపార అనుభవాన్ని ఉపయోగించి, గొప్ప ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటికి దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకదశలో దేశ అవసరాలకు బంగారు నిల్వలు కుదువపెట్టే పరిస్థితికి దిగజారింది. అలాంటి సమయంలో, దేశాన్ని గట్టెక్కించిన మేధావి మన్మోహన్ సింగ్. ఆయన ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలవల్లే ప్రస్తుతం ఇండియా



ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంది.డాక్టర్ మన్మోహన్ సింగ్ 2004 మే2న దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 2014వరకూ కొనసాగారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత సుదీర్ఘ కాలంపాటు ప్రధానిగా ఉన్నది ఆయనే. మన్మోహన్ సింగ్ 1991 అక్టోబర్1 నుంచి 2024 ఏప్రిల్3 వరకూ 33 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఐదు పర్యాయాలు అసోం నుంచి, 15ఏళ్లపాటు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన ఎన్నడూ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం విశేషం.డాక్టర్ మన్మోహన్ సింగ్ ను ఎన్నో పురస్కారాలు వరించాయి.1956లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నుంచి ఆడమ్ స్మిత్ ప్రైజ్ అందుకున్నారు. 1987లో పద్మవిభూషణ్ పురస్కారం, 1993లో యూరో మనీ అవార్డు, ఉత్తమ ఆర్థిక మంత్రి అవార్డు, 1993,1994లో ఉత్తమ ఆర్థిక మంత్రిగా ఆసియా నుంచి ఏషియా మనీ అవార్డు పొందారు. 2017లో ఇందిరాగాంధీ అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా ఈసిసిఈ అన్యువల్ డే సెలబ్రేషన్స్



**జగిత్యాల :** జగిత్యాల రూరల్ మండలం టిఆర్ నగర్, సారంగాపూర్ మండలం రెచపెల్లి సెక్టార్ లోని నాగునూర్ అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ ఈసిసిఈ అన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడియస్ సూపర్వైజర్ లు లావణ్య ,శైలజ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నిండిన పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాలకు హాజరు అయ్యేలా చూడాలని మరియు ప్రైవేట్ స్కూల్ కంటే కూడా నాణ్యమైన విద్యను అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలలో కూడా ప్రీ స్కూల్ పిల్లల యొక్క సిలబస్ బుక్స్ డిపార్ట్మెంట్ వారు అందించడం జరిగిందని 3+ పిల్లలకు ఎల్కేజీ బుక్స్ మరియు 4+ పిల్లలకు యూకేజీ బుక్స్ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని 3+ మరియు 4+ పిల్లలను ప్రతి సంవత్సరం జూలై ,డిసెంబర్, ఏప్రిల్ నెలలో పిల్లల శారీరక, మేధో వికాసము, భాష ,నేర్చుకునే రీతులు, బడికి సంసిద్ధత వంటి అభివృద్ధి అంశాలపై తల్లులకు అవగాహన కల్పిస్తూ వారి పిల్లలు అభివృద్ధి పరిధిలోని అంశాలను ఎంతవరకు చేరుకోగలిగారు అని వివరిస్తూ సంబంధిత అభివృద్ధి కార్డును తల్లులకు అందించడం జరిగింది. యన్వల్డే సెలబ్రేషన్స్ లో ప్రతిభ కనబరిచిన పిల్లలకు బ హుమతులను ముఖ్య అతిథులు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వనిత, రజిత, వసంత , సుమిత ,జమున, ఏఎన్ఎం లు పద్మా,శ్యామల, ఆయాలు ,ప్రీస్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంటిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తిరుమల

**గోదావరిఖని :** మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ (యంటిఆర్ఎస్ఎస్) పెద్దపెల్లి జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా మేకల తిరుమల పేరును యం టీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు అశోక్ ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ ఖైరతాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మేకల తిరుమకు అశోక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనక్తరం యంపి అభ్యర్థిగా నియామక పత్రాన్ని మేకల తిరుమలకు అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ... సామాజిక చైతన్యం, సేవారంగం, అలాగే జర్నలిస్టుగా ఎన్నో రంగాల్లో మంచి గుర్తింపుని తెచ్చుకున్న మేకల తిరుమలను మా పార్టీ తరఫున పెద్దపల్లి పార్లమెంట్లో పోటీ లో ఉంచడం జరుగుతుందని వారికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమల మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఎం టిఆర్ఎస్ పార్టీలో అవకాశం ఇచ్చినందుకు, అలాగే పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు.. తన నియామకానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు మద్దతుగా నిలవాలని పెద్దపల్లి ఎంపీగా అధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి స్నూహిత్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల ఎదురుచూపులో ఎవరైనా చనిపోతే చంద్రబాబుదే బాధ్యత

**- ఎంపీ మార్గాని భరత్ రామ్**

**రాజమండ్రి** గతంలో పెన్షన్ల కోసం క్యూ లైన్ లో నిలబడి ప్రాణాలు కూడా కోల్పోయిన వారు ఉన్నారు. ఇప్పుడు ఎండ దెబ్బకు వడగాలులకు ఎవరైనా చనిపోతే దాని బాధ్యత చంద్రబాబుదే నని ఎంపి మార్గాని భరత్ అన్నారు. ఖజానాలో డబ్బులు లేవు అన్న మాట వాస్తవం కాదు. పెన్షన్ దారుల గురించి వాలంటీర్లకు తెలిసినంతగా ఏ ఉద్యోగికి తెలియదు. పెన్షన్ దారులు ఇబ్బంది పడటానికి కారణం చంద్రబాబు నాయుడు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 66 లక్షల 70 వేల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. వాలంటీర్లు లేకుండా ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు ఎలా ఇవ్వగలం. చంద్రబాబు నాయుడు హయాంలో పెన్షన్ తీసుకోవాలంటే రెండు మూడు రోజులు పట్టేది. దుర్మార్గులు చేసిన కార్యక్రమానికి పెన్షన్ దారులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వస్తే భవిష్యత్తులో పెన్షన్లు ఉండవు. వాలంటీర్లు నిస్వార్థంతో సేవలు అందిస్తూ వచ్చారని అన్నారు.

# పండ్ల వర్తకులకు రక్షణ కవచంలా ఉంటా

తాడేపల్లిగూడెం రోడ్డు మార్జిన్లలో వ్యాపారం చేసుకుని జీవించే చిల్లర పండ్ల వర్తకులకు తాను



రక్షణ కవచంలా ఉంటానని తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అభయమిచ్చారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్లో బుధవారం జరిగిన చిల్లర పండ్ల వర్తక సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘం అధ్యక్షులు పత్యాల భాస్కరరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొట్టు మాట్లాడుతూ తన 30 ఏళ్ల రాజకీయ జీవితానికి ముందు 25 ఏళ్లు ఇదే మార్కెట్లో ఇదే వ్యాపార రంగంలో తాను ఒక సభ్యుడిగా ఉన్నానన్నారు. మీ సాటి వ్యాపారిగా మీ సాధక బాధలన్నీ తనకు తెలుసునన్నారు. తాను 2004లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు మెయిన్ రోడ్డు వెడల్పు పనులు తన సినిమా థియేటర్ నుంచే ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ సమయంలో తన సినిమా హాలు గోడను కూడా కొట్టించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్య నియంత్రణకు సెకండ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించానన్నారు. అప్పట్లోనే మెయిన్ రోడ్డు పై తోపుడుబండ్లపై వ్యాపారం చేసుకునే చిల్లర పండ్ల వర్తుకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మీ మీ వ్యాపారాలు సజావుగా సక్రమంగా జరిగేందుకు మెయిన్ రోడ్డు మార్జిన్లో ఆనాడు ఇచ్చిన మార్కింగ్ ఇవాళ మీ అందరికీ రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు. నేటికీ ఆ మార్కింగ్ కు లోబడి మెయిన్ రోడ్డు మార్జిన్లలో వ్యాపారాలు చేసుకునేందుకు శాశ్వత ప్రాతిపదికన అవకాశం కలిగిందన్నారు. తనపై పోటీ చేస్తున్న ప్రత్యర్థి నేపథ్యం చూడాలని, ఐదేళ్లు మున్సిపల్ చైర్మన్ గా చేసిన అతను ఏం సాధించాడని వైఎస్ఆర్సిపి అభ్యర్థి కొట్టు ప్రశ్నించారు. రౌడీయిజం, గుండాయిజం, సెటిల్మెంట్లు, పేకాట క్లబ్బులు నేపథ్యం కలిగిన వారంతా నేడు ఒకటవుతున్నారని అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తానుండగా అలాంటి అసాంఘిక శక్తుల అరాచకాలు సాగనివ్వనని భరోసా ఇచ్చారు. అధికారాన్ని చేతుల్లోకి తీసుకుని మళ్లీ రౌడీయిజం చేద్దామని చూస్తున్నారని, రద్దు బ్యాచ్ అంతా ఒక్కటైపోయిందంటూ ఆయన విమర్శించారు.

రౌడీయిజంతో, సెటిల్మెంట్లలో అనేకమంది ఆస్తులు అక్రమంగా రాయించుకుని, చేసిన అప్పులు తీర్చకుండా ఎగ్గొట్టి నేడు తమంతటి నీతిమంతులు లేరంటూ మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. సత్య హరిశ్చంద్రుడికి కూడా నిజాలు మాట్లాడటం తామే నేర్పినట్లుగా చెప్తున్నారు అన్నారు. తాడేపల్లిగూడెం ప్రజలకు ఎవరు ఏంటో, ఎవరి చరిత్ర ఏంటో తెలుసునని, ఈ ఎన్నికల్లో ఎవరిని ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచుతారన్నారు. తాను వ్యాపారంలో బాగా సంపాదించి ఆర్థికంగా స్థిరపడిన తర్వాతే రాజకీయాలలోకి వచ్చానని తెలియజేశారు. తాను సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, రాజకీయాలు చేస్తూ తనకు సంపాదించుకోవాల్సిన అవసరం కూడా లేదని మంత్రి కొట్టు స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి వచ్చి కోట్ల రూపాయలు నష్టపోయాను తప్ప సంపాదించింది ఏమీ లేదన్నారు. తన ప్రత్యర్థి గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉండగా అప్పటి జడ్పీ చైర్మన్ తో కుమ్మక్కయ్యి ఇక్కడ ఎమ్మెల్యే తో రోజు గొడవలు పడి తాడేపల్లిగూడెం పరువు తీసేయడమే కాకుండా అభివృద్ధిని అడ్డుకున్న విషయాలు ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ప్రతి కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు ద్వారా లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయం చేశారన్నారు. ఈ సహాయాన్ని మర్చిపోకుండా తాడేపల్లిగూడెం అభివృద్ధికి, శాంతి భద్రతలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. జగనన్న ఉంటేనే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా గూడూరి ఉమాబాలను, ఎమ్మెల్యేగా తనను మంచి మెజార్టీతో గెలిపించాలని కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ పండ్ల వ్యాపారి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 15వ వార్డు ఇంచార్జ్ మార్నీడి వెంకన్న, చిల్లర పండ్ల వర్తక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు రౌతు సోమరాజు, సెక్రటరీ పెచ్చెట్టి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొల్లాటి వెంకటేశ్వరరావు, గంటా అప్పారావు, సేరిసెట్టి శ్రీనివాస్, అల్లం ప్రసాదు, అల్లాడి నాని, టౌన్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి చిల్లర పండ్ల వర్తకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# టీబీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు.

**జగిత్యాల** టీ బీసీ జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని హనుమాన్ వాడలో ఉన్న శివాజీ విగ్రహానికి టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈసందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ శివాజీ మహరాజ్ దేశ ప్రజలకు స్ఫూర్తి నిచ్చారని,ఆ మహనీయుడి ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంగం జలజ,విజయ,విద్యారి జిల్లా అధ్యక్షుడు సాయి,జర్నలిస్ట్ మాకు రాజలింగం,తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న



# ఖైదీల నుండి కేజ్రీవాల్‌కు ముప్పు

రామస్వామిని అరెస్టు చేసి తీహార్ జైల్లో పెట్టారు. నలుగురు విచారణ ఖైదీలు అతడిని క్రికెట్ బ్యాట్లతో తీవ్రంగా కొట్టినట్లు జైలు అధికారులు కోర్టుకు నివేదించారు. అప్పట్లో ఆ కేసుకు సంబంధించి నలుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల కూడా జైల్లో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో 33 మొబైల్ ఫోన్లు ఖైదీలు వద్ద బయటపడటంతో అధికారులు విస్తుపోయారు. ఇప్పటికే ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ నుంచి కేజ్రీవాల్‌కు బెదిరింపులు వచ్చాయి. తిహార్ జైల్లోని ఖలిస్థానీలు దాడి చేస్తారని హెచ్చరిస్తూ ఈ మేరకు ఇటీవల వీడియోను విడుదల చేసిన సంగతి తెలిసిందే.రాత్రిపూట బ్యారక్‌లో కేజ్రీవాల్ కొంచెం అసౌకర్యంగా ఉన్నారని జైలు అధికారులు పేర్కొన్నప్పటికీ ఆయన తన సాధారణ దినచర్యకు కట్టుబడి ఉన్నారు. కోర్టు ఆదేశాలతో ఔషధాలు, ఇంటి నుంచి ఆహారానికి అనుమతిస్తున్నారు. యోగా చేయడానికి ఉదయం త్వరగా మేల్కొని బ్రెడ్, టీతో కూడిన జైలు అల్పాహారం తీసుకుంటున్నారు. ఎక్కువగా సెల్‌లో తిరుగుతుండటం లేదా పుస్తకం చదువుతూ కనిపించారు. కేజ్రీవాల్‌ను తన సతీమణి సునీతతో వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) ద్వారా మాట్లాడేందుకు మంగళవారం అనుమతించారు. తర్వాత మధ్యాహ్నం మూడు గంటలకు తన లాయర్‌తో ఆయన కొద్ది నిమిషాలపాటు భేటీ అయ్యారు. కొన్ని పత్రాలపై సంతకాలు చేశారు. మార్చి 21న ఈడీ అరెస్ట్ చేసినప్పటి నుంచి కేజ్రీవాల్ దాదాపు 4.5 కిలోల బరువు తగ్గారని ఆప్ వర్గాలు వెల్లడించాయి. బ్లడ్ షుగర్ లెవల్స్ 50 కంటే దిగువకు పడిపోవడంతో చికిత్స చేసి వాటిని సాధారణ స్థాయికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని జైలు డాక్టర్లు వెల్లడించారు. ఏదైనా అత్యవసరమైతే తక్షణమే స్పందించేందుకు కేజ్రీవాల్ గదికి అత్యంత సమీపంలోనే క్విక్‌రెస్పాన్స్ బృందాన్ని ఏర్పాటు చేశారు. రెండు వారాల జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో సోమవారం ఢిల్లీ సీఎంను తిహార్ జైలుకు తరలించారు. అక్కడ కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.

# బీజేపీ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ గెట్లెత్తలేదా.?

దెబ్బకు కాంగ్రెస్ తో పాటు చాలా ప్రాంతీయ పార్టీలు విలవిల్లాడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బీజేపీని టచ్ చేస్తే ఏమి జరుగుతుందో రేవంత్ రెడ్డికి బాగా తెలుసు. అందుకే బీజేపీ ఎమ్మెల్యేల జోలికి వస్తే నలభై ఎనిమిది గంటల్లో ప్రభుత్వం ఉండదని ఘాటుగానే హెచ్చరించారు మహేశ్వర్ రెడ్డి. ఆయన బీజేపీ ఎల్పీ నేతగా ఉన్నారు.

### కేసీఆర్ కూడా బీజేపీతో సాఫ్ట్ గానే డీల్

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా బీజేపీ జోలికి వెళ్లలేదు. అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి టీడీపీ, కాంగ్రెస్ ను దెబ్బకొట్టడంపైన మాత్రమే దృష్టి పెట్టారు. అలాగే ఇపుడు రేవంత్ కూడా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలను టార్గెట్ చేస్తున్నారే కాని కమలంపార్టీ జోలికి వెళ్ళటంలేదు. ప్రతిపక్ష పార్టీల అధినేతలు, నేతల విషయంలో చిన్న అవకాశం దొరికినా కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ, ఐటిలు వచ్చేస్తున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత పీకల్లోతు ఇరుక్కుని తీహార్ జైల్లో ఉన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అవినీతి, అవకతవకల్లో కేసీయార్ పై ఆరోపణలున్నాయి. ఇది సరిపోదన్నట్లుగా తాజాగా టెలిఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు పెరిగిపోతున్నాయి. ట్యాపింగ్ కు మూలకారకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ ప్రభాకరరావు విచారణకు హాజరైతే సంచలనాలు ఖాయం. ప్రభాకరరావు ఈరోజో రేపో విచారణకు హాజరవుతారని అంటున్నారు ప్రభాకరరావు వాగ్మూలం ఆధారంగా కేసీయార్ మీద కేసులు నమోదైతే ఇందులో నుండి బయటపడటం కష్టమే. అందుకే కేసీఆర్ బీజేపీ జోలికి పోవడం లేదు. ఇప్పుడు వెళ్లే అవకాశం కూడా లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీ నుంచే నేతలు వెళ్లిపోతున్నారు. కొత్తగా చేరేవారు ఎవరూ ఉండరు.

### రేవంత్ రెడ్డి గుడ్డిగా రాజకీయం చేయడం లేదు

రేవంత్ రెడ్డికి పరిస్థితిపై పూర్తి అవగాహన ఉంది. అందుకే ఆయన పూర్తిగా సరెండర్ అయ్యారు. బడే భాయ్ అని సంబోధించి తాను రాష్ట్ర స్థాయిలోనే లీడర్నని.. జాతీయ స్థాయిలో అడ్డం రానన్న సంకేతాలు పంపారు. ఇక బీజేపీ ఎమ్మెల్యేల్ని చేర్చుకునే సాహసం చేస్తారా.? మా ఎమ్మెల్యేల జోలికి వస్తే నలభై ఎనిమిది గంటల్లో ప్రభుత్వం ఉండదని బీజేపీ ఎల్పీ నేత హెచ్చరించారు. బీజేపీ పెద్దలు తల్చుకుంటే చేయగలరు కూడా. అందుకే బీజేపీ జోలికి వెళ్లేందుకు రేవంత్ కూడా ప్రయత్నం చేయరు.

# డబుల్ సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధం

జగన్ పేర్కొన్నారు.ఈ యుద్ధంలో తాను ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా నేడు చిత్తూరు జిల్లాలో పలు బహిరంగ సభల్లో వైయస్ జగన్ రాష్ట్రంలో ప్రత్యర్థి పార్టీలను తూర్పార పడుతున్నారు. డబల్ సెంచరీ కొట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని, మంచి వైపున నిలబడి యుద్ధం చేయడానికి మీరంతా సిద్ధమా అంటూ ప్రజలను ప్రశ్నించారు. తాను ప్రతి ఇంటికి మంచి చేశానని, 130సార్లు బటన్ నొక్కి సంక్షేమం అందించానని సీఎం జగన్ పేర్కొన్నారు. పేదల వ్యతిరేకులను, పెత్తందార్లను ఓడించడానికి మీరంతా సిద్ధంగా ఉన్నారా? అని జగన్ సభకు వచ్చినవారిని ప్రశ్నించారు. 175కి 175 అసెంబ్లీసీట్లు గెలవడమే మన టార్గెట్ అని చెప్పిన జగన్ 25కి 25 ఎంపీ సీట్లు కూడా కైవసం చేసుకోవాలని, మొత్తం డబల్ హ్యాట్రిక్ సాధించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.ఎవరి వల్ల మీకు మంచి జరిగిందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజలను ఉద్దేశించి జగన్ చెప్పారు. చంద్రబాబు పేరు చెబితే ఒక పథకం కూడా గుర్తుకు రాదని, చంద్రబాబు మీ ఖాతాలలో ఒక రూపాయి కూడా వేయలేదని పేర్కొన్న జగన్ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం తాను ఎన్నో కార్యక్రమాలు చేసినట్టుగా తెలిపారు. ఒకవైపు విశ్వసనీయత మరోవైపు మోసం ఉన్నాయని, ప్రజలు ఏ వైపు ఉంటారో నిర్ణయించుకోవాలి అన్నారు.ఒకవైపు నిజం మరోవైపు అబద్ధం ఉన్నాయని, నిజమేదో అబద్ధం ఏదో ప్రజలే గుర్తించాలన్నారు. ఒక్కడిని ఓడించడానికి ఇంతమంది కట్టకట్టుకుని వస్తున్నారని, ఇన్ని జెండాలు ఇన్ని పార్టీలు ఏకమవుతున్నాయని , కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని జగన్ విమర్శించారు. ప్రత్యేక హోదా ఇవ్వని పార్టీ, హోదాలను అడ్డుకున్న మరో పార్టీ అన్ని చంద్రబాబు పక్షమే అని పేర్కొన్న జగన్ ప్రజలు ఆచితూచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని తెలిపారు.

# ఎస్బీ ఆర్గానిక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

ప్రమాదంలో ఎస్బీ పరిశ్రమలో మేనేజర్ గా చేస్తున్న రవి మృతి చెందినట్లు సమాచారం. ఇప్పటివరకూ ఏడుగురు వ్యక్తులు చనిపోగా, మరో 10 మంది వరకు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు పక్కనున్న మరో పరిశ్రమకు వ్యాపిస్తున్నాయి. చుట్టుపక్కల వారిని సాధ్యమైనంత త్వరగా అక్కడి నుంచి ఖాళీ చేయించారు. పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన వారిని, మృతదేహాలను సంగారెడ్డిలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంపై సమీక్ష చేయగా.. రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తక్షణమే సహాయక చర్యలు వేగవంతం చేసి, మంటలు అదుపులోకి తీసుకురావాలని అగ్నిమాపక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందజేయాలని ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు సూచించారు. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

# న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండండి

పంపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతోనే తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారంటూ ఓ ఇంగ్లిష్ న్యూస్ పేపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి కొండా సురేఖ ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వార్తలపై స్పందించిన కేటీఆర్ కాంగ్రెస్ నేతలు, మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

అవసరమైతే కోర్టుకు వెళ్తానంటూ హెచ్చరించారు.'నిరాధారమైన, మతిలేని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు, మంత్రి కొండా సురేఖ తక్షణమే క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో లీగల్ నోటీసులు పరువు నష్టం దావాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని మంగళవారం (ఏప్రిల్ 2) మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ హెచ్చరించారు.

హెచ్చరించినట్టే బుధవారం లీగల్ నోటీసులు పంపించారు. వాస్తవాలను సరి చూసుకోకుండా ఇలాంటి వార్తలను ప్రచురించే మీడియా సంస్థలకు కూడా లీగల్ నోటీసులు పంపిస్తామని కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.

### నోటీసులకు భయపడేది లేదు : కొండా సురేఖ

తమకు లీగల్ నోటీసులు పంపిస్తే భయపడేది లేదని, అది పెద్ద సమస్యే కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పిచ్చి జోకులు వే సి అపహాస్యం చేసిందే కేసీఆర్, కేటీఆర్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో కేటీఆర్ లేనప్పుడు ఎందుకు భుజాలు తడుముకుంటున్నాడన్నారు. చేసింది బుద్ధి తక్కువ పని అది సమర్థించుకోవడానికే పిచ్చిగా మాట్లాడుతున్నాడంటూ మండిపడ్డారు.

# ట్యాప్‌పై అన్నారు. ఎత్తాల్సింది పార్టీ గేట్లు కాదని ప్రాజెక్టు గేట్లు అంటూ ఎద్దేవా చేశారు

### - పట్టణాల్లో వాటర్ ట్యాంక్‌లు- పల్లెల్లో ఖాళీ బిందెలు

తెలంగాణలో ఎప్పుడూ లేని విధంగా పట్టణాల్లో పల్లెల్లో వాటర్ ట్యాంకర్లు కనిపిస్తున్నాయన్నారు కేటీఆర్. పల్లెల్లో రోడ్ల మీద బిందెలు ప్రత్యక్షమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రకృతి వల్ల వచ్చిన కరవు కాదని ప్రభుత్వం తీసుకొచ్చి కరవు అని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేక విధానంతో ఎక్కడా సాగు, తాగు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదన్నారు

కేటీఆర్. తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ "కాంగ్రెస్ హయాంలో మళ్లీ తాగునీటి తండ్లాట మొదలైంది. ప్రజలు గొంతు ఎండి ఇబ్బంది పడుతుంటే రేవంత్ రెడ్డి గొంతు చించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మహిళలు రోడ్ల పైన ఖాళీ బిందెలతో తల్లడిల్లుతుంటే రేవంత్ రెడ్డి లంకె బిందెల కోసం మాట్లాడుతున్నాడు. ఢిల్లీకి ధనరాశులను తరలిస్తున్న రేవంత్ రెడ్డికి జలరాశులు తరలించే ఓపిక లేదు. గతంలో మేము ప్రజల అవసరాలు ఎట్ల తీర్చాలని ఆలోచిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం చేరికల పైన దృష్టి పెట్టింది. ఢిల్లీకి డబ్బు సంచులు పంపడం పైన దృష్టి పెట్టారు. గత పది సంవత్సరాలలో మా ప్రభుత్వం తండాల నుంచి మొదలుకొని హైదరాబాద్ దాకా ఏరోజు కూడా తాగునీటి ఇబ్బందులు రానియ్యలేదు. "

### ఇది ప్రకృతి వల్ల వచ్చిన కరవు కాదు

"మంచినీళ్లను మానవ హక్కుగా గుర్తించి 38వేల కోట్లతో మిషన్ భగీరథను చేపట్టి పూర్తి చేశాం. 50 ఏళ్ల పాటు హైదరాబాదు నగరానికి తాగునీటి కొరత రాకుండా చేశాం. కనీసం వాటి నిర్వహణ కూడా చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. కెసీఆర్ ప్రభుత్వం దిగిపోగానే హైదరాబాదులో ట్యాంకర్ల హడావిడి మొదలైంది. రాష్ట్రంలో ఇన్వర్టర్లు, జనరేటర్లతోపాటు ట్యాంకర్ల దందా స్టార్ట్ అయింది. మూడు నాలుగు రెట్లు పెట్టి ట్యాంకర్లు కొనుగోలు చేస్తున్నారు. ఇది ప్రకృతి కొరత వల్ల వచ్చిన తాగునీటి కొరత కాదు. కేవలం కాంగ్రెస్ పార్టీ చేతగానితనం వల్ల వచ్చిన కొరత. "

### ఫోన్ ట్యాపింగ్ కాదు.. వాటర్ ట్యాపింగ్ పైన దృష్టి పెట్టండి

"గతంలో కురిసిన వర్షం కంటే 14% అధికంగా వర్షం ఉన్న తాగునీటి కొరత ఎందుకు వచ్చింది. ప్రాజెక్టులలో నీళ్లు ఉన్నాయి వాటిని నిర్వహించే తెలివి ప్రభుత్వానికి లేదు. పార్టీ గేట్లు ఎత్తడం కాదు ముఖ్యమంత్రి ప్రజల కోసం చేతనైతే ప్రాజెక్టుల గేట్లు ఎత్తండి. ఫోన్ ట్యాపింగ్ కాదు. వాటర్ ట్యాపింగ్ పైన దృష్టి పెట్టండి. సాగర్‌లో, ఎల్లంపల్లిలో, హిమాయత్ సాగర్‌లో, ఉస్మాన్ సాగర్‌లో నీళ్లు ఉన్నా ప్రజలు ఎందుకు ట్యాంకర్లు బుక్ చేసుకోవాలి. తాగునీటి ఇబ్బందులు ఎందుకు పడాలి ముఖ్యమంత్రి చెప్పాలి."

"సంవత్సరంపాటు నగర జనాభా అవసరాలకు అవసరమైన నీళ్లు నాగార్జునసాగర్ లో ఉన్నా హైదరాబాద్ లో ఇంత తీవ్ర నీటి కొరత ఎందుకు ఉన్నది? రాష్ట్ర ప్రజల తాగునీరు తీసుకోవాలి అంటే ఢిల్లీ ముందు బిక్షం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉంది. మా ప్రభుత్వం డిజైన్ చేసిన సుంకేశాల ప్రాజెక్టు 75% పూర్తయింది%ూ% కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దానిని పూర్తిగా పక్కన పెట్టడంతో అది పూర్తి కాలేదు." "కేసీఆర్ మీద రాజకీయ కక్షతోని కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చూపెట్టాలనే ప్రయత్నం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైతే మళ్లీ పంప్ హౌస్‌లు ఎట్లా ప్రారంభమైనయ్? నీళ్లు ఎట్ల ఎత్తిపోస్తున్నారు. ఇన్ని రోజులు ఆ నీళ్లు ఎక్కడ పోయ్ నయ్, ల్యాండ్ క్రూజర్లు దాచిపెట్టినమని చిల్లర మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నీటిని ఎందుకు దాచిపెట్టిందో చెప్పాలి."

### నీళ్లు ఇస్తే బోనస్ ఇవ్వాల్సి ఉంటుందని ఇలా చేస్తున్నారా?

"కాళేశ్వరంలో నీళ్లు ఉండి కూడా దాచి పెట్టడం వల్లనే లక్షల ఎకరాల పంట ఎండింది. ఈ మూడు నెలల్లో మేడిగడ్డను రిపేర్ చేసి పంపులు ఆన్ చేసి ఉంటే ఒక్క ఎకరం పంట కూడా ఎండకపోయేది. నీళ్లు ఉండి కూడా పంటలు ఎండాలన్న దుర్మార్గపూరిత ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీ వ్యవహరించింది. పంట పండితే బోనస్ ఇవ్వాలా అన్న భయంతోనే పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్ పార్టీ." హైదరాబాద్ నగరం కాంగ్రెస్ కి ఓటు వేయలేదు కాబట్టి రేవంత్ రెడ్డి నగరం పైన కక్ష కట్టారు. అందుకే ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్న తాగునీరు అందియడం లేదు. 12 గంటల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్న ముఖ్యమంత్రి అసలు ట్యాంకర్లతోని నీరు ఎందుకు సరఫరా చేయాల్సి వస్తుందో అది ప్రభుత్వ వైఫల్యం కాదా అనే విషయాన్ని చెప్పాలి. గతంలో కన్నా రెట్టింపు ట్యాంకర్లు నగరంలో నడుస్తున్నాయి. ఈరోజు దాదాపు రెండు లక్షల 30 వేల ట్యాంకర్లను బుక్ చేసుకుంటున్నారు. వీటి ద్వారా ప్రజలపై పడుతున్న భారం కాంగ్రెస్ పార్టీ వేసిందే కదా. రేవంత్ రెడ్డి ఈ భారం భరిస్తారా లేదా కాంగ్రెస్ పార్టీ భరిస్తుందా చెప్పాలి. బెంగళూరు మాదిరి నీటిని వాడితే జరిమానాలు విధించే పరిస్థితి హైదరాబాద్ నగరంలో కూడా వస్తుంది."

### రేవంత్‌పై ఎంత జరిమానా వేయాలి

"నీటిని వృథా చేసినందుకు జరిమానా వేస్తే నీటిని ఎత్తిపోయకుండా గొంతులు ఎండబెట్టిన రేవంత్ రెడ్డి పైన ఎన్ని జరిమానాలు వేయాలి కాళేశ్వరం ప్రాజెక్ట్ పంపులు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపండి. హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చండి. తాగునీటి ఇబ్బందులు రాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఈ ప్రభుత్వాన్ని హైదరాబాద్ ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నా. అవసరమైతే జలమండలి ముందు ధర్నాలు చేస్తాం. గతంలో మేము 20,000 లీటర్ల ఉచిత నీటిని 12 లక్షల కుటుంబాలకు అందించాం. ఇప్పుడు గత ఏడాది డబ్బులు అన్ని కూడా ఒకేసారి ఇచ్చి ప్రజల నుంచి డబ్బులు గుంజే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోంది. హైదరాబాద్ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి నగర ప్రజలకు క్షమాపణ చెప్పాలి." రేవంత్ రెడ్డికి ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలు ఈ రోజే ఇస్తామన్నారు కేటీఆర్. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 218 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మరోసారి వివరించారు. వారి వివరాలు ఈ రోజే అందిస్తామని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకున్న ఒక్కో రైతు కుటుంబానికి 25 లక్షలు ఇచ్చి అదుకోవాలని డిమాండ్ చేశారు.

### ఇవాళ డేటా పంపిస్తాం

రైతుల ఆత్మహత్యల వివరాలను రేవంత్ రెడ్డికి నేరుగా పంపిస్తాము. అన్ని వివరాలు మేము ఇచ్చాక ముఖ్యమంత్రి ఎందుకు ఆయన కింద ఉన్న అధికార యంత్రాంగం ఎందుకు. గతంలో రేవంత్ రెడ్డి రైతులు చనిపోయినందుకు ఇచ్చే ఆర్థిక సాయం ఎందుకు అన్నారు. రైతులు చావకుండా చూడాలన్నారు కానీ రేవంత్ రెడ్డి ఈరోజు మాటే మార్చి మాట్లాడుతున్నారు. మా దగ్గర ఉన్న వివరాలు అన్ని అందిస్తాం.

### ట్యాపింగ్‌తో సంబంధం లేదు

"ఫోన్ ట్యాపింగ్ తో నాకు ఎలాంటి సంబంధం లేదు. హీరోయిన్లతో కూడా సంబంధం లేదు. అడ్డగోలుగా మాట్లాడితే ముఖ్యమంత్రిని వదిలి పెట్టేది లేదు. గతంలో తెలంగాణ ఎంపీల ఫోన్ ట్యాపింగు చేశారని ఈరోజు ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు కిరణ్ కుమార్ రెడ్డి పై విమర్శలు చేశారు. మీ వదిన ఆరోపణలు చేసిన వాటి పైన కూడా రేవంత్ రెడ్డి విచారణ చేయించాలి. అధికారులు మారలేదు ప్రభుత్వమే మారింది ఆనాడు ఉన్నా శివధర్ రెడ్డి టీఎస్పీఎస్సీ చైర్మన్ గా ఉన్న మహేందర్ రెడ్డిలు, రవి గుప్తా లాంటి అధికారులే ఈ రోజు ఉన్నారు. ఈ అధికారులు ఎవరూ కూడా బాధ్యులు కారా. ఒకవేళ ఫోన్ టాపింగ్ జరిగే ఉంటే చిత్తశుద్ధి ఉంటే 2004 నుంచి ఫోన్ టాపింగ్ వ్యవహారాల పైన విచారణ చేపట్టాలి. ముఖ్యమంత్రి పక్కన ఉన్న పొన్నం ప్రభాకర్ గతంలో చేసిన విమర్శలపైన సమాధానం చెప్పాలి." గతంలో నా ఫోన్ కూడా సర్వేలెన్స్ లో ఉందని నాకు యాపిల్ సంస్థ వాళ్లే మెసేజ్ వస్తే నేను ప్రజలతో పంచుకున్నాను. ఎవరి ఫోన్లు టాప్ అయినయ్. ఎవరు చేశారనేది ప్రభుత్వం తేల్చాలి. ట్యాపింగ్ పైన అధికారికంగా ప్రెస్ మీట్ పెట్టకుండా అడ్డగోలు ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా అనర్హత వేటు పడుతుందని. న్యాయస్థానంలో విజయం సాధిస్తామన్నారు కేటీఆర్. స్టేషన్ ఘన్ పూర్, ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావటం ఖాయమన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎవర్నీ బెదిరించలేదని ఏ హీరోయిన్‌తో కూడా తనకు ఎలాంటి సంబంధాలు లేవని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసేవారిపై ఇక న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

# మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దాం

నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు, పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బీజేపీ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందన్నారు. ఇదే అదనుగా అందరం కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజల్లో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో మన పథకాలే ప్రచారాస్త్రాలుగా విజయం సాధించడానికి కృషి చేయాలన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇంఛార్జ్‌లు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్‌కు ఓటేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

# అవును నేను పశుపతినే, శివుడినే

కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పావు. కానీ జనాలను మోసం చేశావు. నాణ్యత లేని బ్రాండ్లు తీసుకువచ్చి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నావు. రూ.60 క్వార్టర్ బాటిల్ ఇవాళ రూ.200 పలుకుతోంది. రూ.140 ఎవరి జేబులోకి పోతోంది? మద్యం తయారుచేసేది వీళ్లే, సరఫరా చేసేది వీళ్లే, అమ్మేది వీళ్లే, డబ్బులు కూడా వీళ్లకే. మళ్లా మద్య నిషేధం అని చెప్పి ఓట్లు పొందాలనే కుట్ర రాజకీయం కూడా వీళ్లదే. ఐదేళ్ల తర్వాత జనాల్లోకి వస్తున్నాడు. మొన్నటిదాకా ఆకాశంలో ఈయన వస్తే కింద ఉన్న చెట్లు కొట్టేసేవారు. మోసపూరితమైన మాటలు చెబుతూ, అది చేస్తా, ఇది చేస్తా అంటున్నాడు. ప్రజలు అతడ్ని అడుగడుగునా నిలదీయాలి. మద్యపాన నిషేధం తర్వాతే ఓటు అడుగుతానని చెప్పారు చేశారా? అని మీరు అడగాలి. ఇప్పుడు రాష్ట్రంలో గంజాయి వచ్చింది. ఎక్కడ చూసినా గంజాయే. కొత్తగా విశాఖ పోర్టుకు 25 వేల కిలోల డ్రగ్స్ వచ్చాయి. వైసీపీ నేతలు మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. నిన్ననే చూశాం. పెన్షన్ల పేరిట కొత్త డ్రామాకు తెరలేపారు. ఎప్పటినుంచో పేదలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. ఎవరు ప్రారంభించారు ఈ పెన్షన్లు? మొట్టమొదటిసారిగా నందమూరి తారక రామారావు రూ.35తో పెన్షన్లు ప్రారంభించారు. రూ.200గా ఉన్న పెన్షన్ ను 2014లో నేను ముఖ్యమంత్రిని అయ్యాక రూ.2 వేలు చేశాం. ఇప్పుడు ఈయన వచ్చిన ముక్కుతూ మూలుగుతూ వెయ్యి రూపాయలు పెంచాడు. పెంచుకుంటూ పోతానని రూ.250 పెంచుతూ వచ్చాడు. ఇప్పుడది రూ.3 వేలు అయ్యేసరికి ఈయన పోతున్నాడు. నేను గత ఎన్నికల్లో గెలిచి ఉంటే మొదటి నెలే రూ.3 వేలు ఇచ్చేవాడ్ని. ఇప్పుడు రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఏపీలో ఓట్ల కోసం అధికార పార్టీ దిగజారిపోయింది. పెన్షన్లపై నీచ రాజకీయాలు చేస్తోంది. వాలంటీర్ వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు. వాలంటీర్లు తటస్థంగా ఉండాలని కోరుతున్నాం. రేపు వచ్చేది ఎన్డీయే ప్రభుత్వం. మీకు కూడా న్యాయం చేస్తాం. వాలంటీర్లలో బాగా చదువుకున్నవారు ఉన్నారు రూ.5 వేలు కాదు, వారు రూ.50 వేలు సంపాదించుకునే మార్గం నేను చూపిస్తానని హామీ ఇచ్చారు. వాలంటీర్లను రెచ్చగొట్టి రాజీనామాలు చేయించి, వారిని వైసీపీ కార్యకర్తలుగా తయారుచేస్తున్నారు. వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు కారు, పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులే పెన్షన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం చాలా స్పష్టంగా చెప్పింది. సచివాలయ ఉద్యోగుల సాయంతో రెండ్రోజుల్లోనే అందరికీ పెన్షన్లు పంపిణీ చేయొచ్చు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇవ్వొచ్చు. కానీ, కోడికత్తి డ్రామా కమలహాసన్ చేసిన పని మీరందరూ చూశారని సెటైర్ వేశారు. ఈయనకు సానుభూతి కావాలి. బాబాయ్ ని చంపి సానుభూతి తెచ్చుకుని 2019 ఎన్నికల్లో ఓట్లు తెచ్చుకున్నాడు. అదే సమయంలో కోడికత్తి డ్రామా ఆడాడు. ఈయనను కోడికత్తితో చంపేస్తారట. ఆ డ్రామాతో కూడా ఓట్లు సంపాదించాడు. ఇప్పుడు వృద్ధులను కూడా చంపేసి, మా వల్లే చనిపోయారని డ్రామాలు ఆడిస్తున్నారని విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఈడీ నజర్.?

ముసుగులో వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు దుబ్బాక, హుజుర్‌నగర్, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో పోలీసు వాహనాల్లో డబ్బు తరలించినట్లు కేసులో నిందితుడుగా ఉన్న మాజీ ఓఎస్డీ రాధాకిషన్ రావు పోలీసు కస్టడీలో ఒప్పుకున్నాడు. ఈ మేరకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో ఈ కేసు మరో మలుపు తిరిగే అవకాశం ఉంది. డబ్బులతో ముడిపడిన అంశం కావటంతో ఫోన్ ట్యాపింగ్ కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ నజర్ పెట్టింది. రాధా కిషన్ రావు స్టేట్‌మెంట్ ఆధారంగా రంగలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. హవాలా మార్గంలో డబ్బు తరలింపుపై ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఒక చోట నుంచి ఇంకో చోటుకి డబ్బులు తరలింపు వెనుక ప్రధాన పాత్ర ఎవరిదనే దానిపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుంచి లేటెస్ట్ మెటీరియల్ కొనుగోలు చేయగా అందుకు డబ్బులు ఎవరు సమకూర్చారనే దానిపై కూడా నజర్ పెట్టారు. ఎన్నికల సమయంలో ఎంత డబ్బు అప్పటి అధికార పార్టీకి చేర్చారు.? సీజ్ చేసిన ప్రతిపక్ష నాయకుల డబ్బు ఎవరి చేతికి చేరాయనేది తేల్చేందుకు ఈడీ రంగంలోకి దిగుతుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇదిలా ఉండగా ఈ కేసు దర్యాప్తులో అధికారులు వేగం పెంచారు. మంగళవారం అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు కస్టడీ ముగియడంతో వారిని చంచల్ గూడ జైలుకు తరలించారు. ఈకేసులో ఏ4గా ఉన్న రాధాకిషన్ రావు కస్టడీ కోరుతూ పోలీసులు వేసిన పిటిషన్‌పై బుధవారం నాంపల్లి కోర్టు విచారించింది. రాధాకిషన్‌రావుకు 7 రోజుల పోలీసు కస్టడీకి అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గురువారం నుంచి 7 రోజుల పాటు రాధాకిషన్‌రావును పోలీసులు ప్రశ్నించనున్నారు.

# తైవాన్‌లో భారీ భూకంపం

34.8 కి.మీ. లోతున భూకంపం సంభవించినట్టు పేర్కొంది. దీంతో తూర్పు తైవాన్‌తో పాటు దక్షిణ జపాన్, ఫిలిప్పీన్స్‌లోని కొన్ని ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీచేశారు. మియాకోజిమా ద్వీపం సహా పలు దీవులకు సునామీ హెచ్చరికలు జారీచేసిన జపాన్ మెటీరియాలజికల్ ఏజెన్సీ 3 మీటర్ల ఎత్తున రాకాసి అలలు ఎగిసిపడే అవకాశం ఉందని సూచించింది. అటు, తైవాన్ అధికార యంత్రాంగం సైతం సునామీ హెచ్చరికలు చేసి.. తీర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసింది. తీర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, హఠాత్తుగా అలలు ఎగిసిపడి ప్రమాదం సంభవించవచ్చని తెలిపింది. తొలుత తైవాన్ వ్యాప్తంగా భూకంపం వచ్చింది. దక్షిణ పింగ్‌టుంగ్ కౌంటీ నుంచి తైపీలోని ఉత్తరం వరకూ భూప్రకంపనలు నమోదయ్యాయి. తైపీ వాతావరణ ఏజెన్సీ ప్రకారం హువాలియన్ సమీపంలో 6.5 తీవ్రతతో తైపీలో కూడా భూకంపం సంభవించింది.భూకంపంతో రాజధాని తైపీలో మెట్రో రైలు సేవలను నిలిపివేశారు. అయితే, గంట తర్వాత వాటిని పునరుద్ధరించారు. అలాగే, ఇళ్లలో గ్యాస్ లీకేజ్‌లను తనిఖీ చేసుకోవాలని ప్రజలకు అధికారులు వార్నింగ్ మెసేజ్‌లు పంపారు. తొమ్మిదో అంతస్తులో లిఫ్ట్ లాబీలో ఆశ్రయం పొందిన డౌన్‌టౌన్ హోటల్‌లోని కెల్విన్ హ్వాంగ్ అనే గెస్ట్ మాట్లాడుతూ భూకంపం బలంగా ఉంది నేను పరిగెత్తాలని అనుకున్నాను కానీ నా ఒంటిపై బట్టల్లేవు అన్నారు. దశాబ్దాల కాలం తర్వాత ద్వీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం అని అధికారులు తెలిపారు. 'భూకంపం భూమికి దగ్గరగా ఉంది.. ఇది శక్తివంతంగా ఉంది. తైవాన్, చుట్టుపక్కల దీవుల అంతటా ప్రభావం చూపింది' అని తైపీ సెంట్రల్ వెదర్ అడ్మినిస్ట్రేషన్ సీస్మాలజీ సెంటర్ డైరెక్టర్ వు చియెన్-ఫు చెప్పారు. 1999 భూకంపం తర్వాత 25 ఏళ్లలో ఇదే అత్యంత శక్తివంతమైంది' అని ఆయన విలేకరులతో అన్నారు.సెప్టెంబరు 1999లో తైవాన్‌లో 7.6 తీవ్రతతో సంభవించిన భూకంపం ఆ ద్వీప చరిత్రలో అత్యంత ఘోరమైన ప్రకృతి వైపరీత్యం. సుమారు 2,400 మందిని బలితీసుకుంది. 'మూడు రోజుల్లో 6.5 నుంచి 7 తీవ్రతతో భూకంపాలు వస్తాయి.. ఇది భూమికి దగ్గరగా ఉంటుంది' అని అధికారులు తోసిపుచ్చడం లేదని వు హెచ్చరించారు. ప్రజలు సంబంధిత హెచ్చరికలు, మెసేజ్‌లపై అలసత్వం వహించొద్దని, భూకంపం కారణంగా తరలింపు కోసం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇక, తైవాన్ భూకంపాల జోన్‌లో ఉంది. రెండు టెక్టానిక్ ప్లేట్స్ కలిసే ప్రాంతంలో ఉండటం వల్ల తరుచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. ఇక, తైవాన్‌కు పశ్చిమంగా ఉన్న ఫిలిప్పీన్స్‌లో సునామీ హెచ్చరికలు జారీచేశారు.

# ఈవిఎం, వివిప్యాట్‌ల మొదటి ర్యాండ మైజేషన్




**జగిత్యాల** ఈవిఎం, వివిప్యాట్ ల మొదటి ర్యాండ మైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. బుధవారం రోజున ఐడీవోసీ లోని కాన్ఫరెన్స్ హాలులో సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఈవీఎం, వివి ప్యాట్ ల మొదటి ర్యాడమైజేషన్ నిర్వహించారు. రానున్న లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎలక్ట్రానిక్ యంత్రాలు, వివిప్యాట్ లను జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలకు కేటాయించినట్లు తెలిపారు. కోరుట్ల నియోజక వర్గానికి 327 బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, జగిత్యాలకు 317, ధర్మపురి కి 336 యూనిట్లను కేటాయించామని, అదే విధంగా కోరుట్ల కి 366 వివి ప్యాట్ లను, జగిత్యాలకు 355, ధర్మపురికి 376 కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలో ఆయా నియోజక వర్గాలకు పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతులను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, సంబంధిత తహశీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


# ఆమె మాటలు నాకు వెయ్యేనుగుల బలం



## సావిత్రిపై పుస్తకావిష్కరణలో చిరంజీవి

భవిష్యత్తులో మంచి నటుడివి అవుతావు' అని మెచ్చుకున్న నటి సావిత్రి మాట నాకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని అగ్రనటుడు చిరంజీవి అన్నారు. మహానటి సావిత్రి సినీ ప్రస్థానంపై సంజయ్ కిషోర్ రచించిన పుస్తకం 'సావిత్రి క్లాసిక్స్' అగ్ర కథానాయకుడు చిరంజీవి మంగళవారం సాయంత్రం దీనిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సావిత్రమ్మ గురించి నాకు తెలిసింది చాలా తక్కువ. ఆమెతో మంచి అనుబంధం ఉన్నందుకు గర్వపడుతున్నాను. 'పునాదిరాళ్లు'లో నాకు అవకాశం కాకతాళీయంగా వచ్చింది. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు పూర్తి కాకుండానే నటించా. ఆ సినిమా కోసం రాజమండ్రి వెళు_న్నప్పుడు.. నువ్వు సావిత్రమ్మ సినిమాలో నటిస్తున్నావని చెప్పడంతో సంతోషపడ్డాను. చిత్రీకరణకు ముందు ఆమెను చూశాను. ఓసారి నేను డ్యాన్స్ చేస్తూ కిందపడ్డా. అయినా సరే ఆపలేదు. అది చూసిన ఆమె.. కొన్నేళ్ల తర్వాత 'ప్రేమ తరంగాలు' కోసం పనిచేశాం. ఆమె నాకు తల్లిగా నటించారు. ఆ తర్వాత ఆమెతో నటించే అవకాశం రాలేదు. కళ్లతోనే హావభావాలు పలికించే గొప్ప నటి. ప్రపంచంలో ఆమెలా మరెవ్వరూ చేయలేరు. మా నాన్న అభిమాన నటి. అనుక్షణం ఆమెను ఆరాధిస్తుంటా'అని చిరంజీవి అన్నారు. అనంతరం సావిత్రి కుమార్తె చాముండేశ్వరి మాట్లాడుతూ.. 'చిరంజీవి నాకు అన్నలాంటి వ్యక్తి. అమ్మకు ఒక పెద్ద కొడుకు ఉంటే ఏం చేస్తారో ఈరోజు ఆయన అదే చేశారు. పుస్తకావిష్కరణ నిమిత్తం కొన్ని రోజుల క్రితం ఇంటికి వెళ్లి ఆయన్ని కలిశా. ఆయన ఇంట్లోనే పుస్తకం విడుదల చేద్దామని చెప్పా. కానీ, ఆయన మాత్రం ఫంక్షన్ చేయాలని ఎ÷-లాన్ చేశారు. ఇంతమంది సమక్షంలో దీనిని విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని చెప్పారు. ఇదే కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ పాల్గొన్నారు. సురేఖ అడిగిన పలు ప్రశ్నలకు చాముండేశ్వరి సమాధానమిచ్చారు. అమ్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పటికే పలు చిత్రాలు, పుస్తకాలు వచ్చాయి.

'మహానటి' గొప్ప విజయాన్ని అందుకుంది. నేటితరం యువత కూడా అమ్మ గురించి గొప్పగా చెబుతున్నారంటే ఆ సినిమా వల్లే సాధ్యమైంది. అమ్మ బాల్యం, సినిమా కెరీర్, సేవలు, మరణం ఇలా అన్నీ చూపించారు. ఆమె ఫిల్మోగ్రఫీపై ఒక పుస్తకం ఉండాలని భావించా. అలా వచ్చిందే ఈ పుస్తకం. ఇందులో కేవలం ఆమె యాక్టింగ్‌కు సంబంధించిన విషయాలు మాత్రమే ఉంటాయని అన్నారు.



# గీతాంజలి మళ్లీ వచ్చింది

## - ట్రైలర్ విడుదల

తెలుగు హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది. 2014లో కామెడీ అండ్ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు.. ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ గమనిస్తే.. మొదటి పార్ట్‌లో లాగానే ఈ సినిమాలో కూడా శ్రీనివాస్ రెడ్డి దర్శకుడిగా నటిస్తుండగా.. హారర్ సినిమా తీద్దామని అంజలి, తన టీమ్‌తో కలిసి ఒక పాడుబడిన భవంతిలోకి వెళతారు. అయితే ఆ భవంతీలో షూటింగ్ జరుగుతుండగా.. వారికి దెయ్యాలు ఉన్నట్లు అనుకొని సంఘటనలు ఎదురవుతుంటాయి. అయితే ఆ ఇంట్లో ఉన్న మూడు దెయ్యాలు ఎక్కడివి.. వారికి ఏం జరిగింది. ఈ క్రమంలోనే అంజలి అండ్ టీమ్ ఏం చేసింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. కామెడీ అండ్ హారర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇతర నటీనటులు కీ రోల్స్ పోషిస్తున్నారు. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 200 కోట్లు వసూలు చేసి చూపిస్తా

## ఫ్యామిలీ స్టార్ విజయ్ దేవరకొండ



రెండు వందల కోట్ల రూపాయల కలెక్షన్ సినిమా చేస్తానని చెప్పడం తప్పు కాదు. అలా చెప్పి కొట్టకపోవడం తప్పు. కానీ ఎవరు ఎన్ని అనుకున్నా... రెండు వందల కోట్ల రూపాయల వసూళ్ల సినిమా చేస్తా. ఇది బలుపు, అహంకారం అనుకున్నా సరే.. అని అన్నారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ . ఆయన హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా.. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, టాలెంటెడ్ డైరెక్టర్ పరశురామ్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్' 5న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోన్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండతో త్వరలో భారీ పాన్ ఇండియా మూవీ.. దిల్ రాజు ప్లాన్ మాములుగా లేదుగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ. 'ఆరేళ్ల కిందట నా కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్ 'గీత గోవిందం' ఇదే డైరెక్టర్‌తో చేశాను. ఆ రోజులు వేరు. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చి వరుసగా సూపర్ హిట్స్ ఇస్తున్నాడని నా గురించి మాట్లాడుకున్నారు. నా మొదటి సినిమా 'పెళ్లి చూపులు' టైమ్‌లో మీ గురించి మీరు వినాలని అనుకుంటున్న పెద్ద గాసిప్ ఏంటని అడిగితే.. నా సినిమా వంద కోట్ల రూపాయలు వసూళ్లు చేసినట్లు న్యూస్ చూడాలి అన్నాను. అది నా బి÷-గగెస్ట్ డ్రీమ్ అప్పటికీ. ఆ డ్రీమ్ నా నాలుగో సినిమాకే నిజమైంది. 'గీత గోవిందం' వంద కోట్ల రూపాయల వసూళ్లు చేసింది. ఆ తర్వాత అలాంటి మూవీ నాకు దక్కలేదు. వంద కోట్ల రూపాయల వసూళ్ల సినిమా అందుకోవాలి అని చెప్పిన కుర్రాడు.. తన మరో సినిమా రెండు వందల కోట్ల రూపాయల కలెక్షన్ చేస్తుందని చెప్పాడు. కానీ అందుకోలేకపోయాడు. అలా ఎందుకు స్టేట్ మెంట్ ఇచ్చావు అని నాతో చాలా మంది అన్నారు. నీ వయసు హీరో అలా మాట్లాడితే అహంకారం అనుకుంటారు అని ప్రేమతో నాకు చెప్పిన పెద్దవాళ్లున్నారు. రెండు వందల కోట్ల రూపాయల కలెక్షన్ సినిమా చేస్తానని చెప్పడం తప్పు కాదు. అలా చెప్పి కొట్టకపోవడం తప్పు. కానీ ఎవరు ఎన్ని అనుకున్నా... రెండు వందల కోట్ల రూపాయల వసూళ్ల సినిమా చేస్తా. ఇది బలుపు, అహంకారం అనుకున్నా సరే. కానీ ఇది నా మీద నాకున్న నమ్మకం, విశ్వాసం అని ప్రకటించాడు. 'పెళ్లి చూపులు' నుంచి 'ఫ్యామిలీ స్టార్' వరకు నేను చేసిన ప్రతి సినిమా ఏదో కొత్త విషయాన్ని నేర్పించింది. ఇదొక జర్నీ. ఎన్నో ఇబ్బందులు, ఆటంకాలు, అవమానాలు ఎదురవుతుంటాయి. అవన్నీ దాటుకుని మనం అనుకున్నది సాధించాలి. మనకు మన గోల్ మాత్రమే కనిపించాలి. నేను అలాగే అనుకుంటా. అదే నమ్మకంతో పనిచేస్తుంటా.

# అల్లు అయాన్‌కు బర్త్‌డే శుభాకాంక్షల వెల్లువ



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కొడుకు అల్లు అయాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బన్నీ కొడుకుగా కాకుండా చిన్నతనంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అల్లు అయాన్ పుట్టిన రోజు సందర్భంగా అయాన్‌కు సినీ ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

తాజాగా అల్లు అర్జున్ కూడా తన కొడుకు పుట్టినరోజు సందర్భంగా ఎక్స్ వేదికగా స్పెషల్ బర్త్ డే విషెస్ తెలిపాడు. 'నా చిన్ని బాబు.. నా ప్రాణం అల్లు అయాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు' అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# తొలుత సమంతను వద్దనుకున్నా

## - రంగస్థలంపై దర్శకుడు సుకుమార్

రామ్ చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రంగస్థలం' టాలీవుడ్ రికార్డులను ఈ సినిమా తిరగరాసింది. చిట్టిబాబుగా రామ్ చరణ్, రామలక్ష్మిగా సమంత ఇద్దరూ వారి పాత్రల్లో ఒదిగిపోయి ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు. అయితే, ఈ చిత్రంలో మొదట సమంతను వద్దనుకున్నారట సుకుమార్. ఎందుకు వద్దనుకున్నారో అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే ఆ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను కూడా పంచుకున్నారు. రంగస్థలం'లో చరణ్ అద్భుతంగా నటించాడు. ఆ పాత్రలో అతడిని తప్ప మరొకరిని ఊహించుకోలేం. ఈ విషయం తనతోనూ చాలాసార్లు చెప్పాను. మొదట ఈ చిత్రంలో సమంతను తీసుకోవాలనుకోలేదు. కొత్త అమ్మాయి అయితే బాగుంటుందనుకున్నా. సినిమాలో హీరో, హీరోయిన్ ఇద్దరూ పెద్ద స్టార్స్ అయితే నేను సెట్‌లో మేనేజ్ చేయలేనేమో అనిపించింది. అందుకే రామ్ చరణ్ ఒక్కరు చాలు హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని తీసుకుందాం అనుకున్నా. కానీ, సినిమా స్క్రిప్ట్ ప్రకారం మంచి ఆర్టిస్టు, తెలుగు వచ్చిన హీరోయిన్ కావాలి. సమంత అయితే పల్లెటూరి అమ్మాయి పాత్రకు సరిపోతుందని ఆమెను ఎంపిక చేశాను. షూటింగ్ సమయంలో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయాను. ప్రతీ సన్నివేశంలో ఆమె పలికించిన హావభావాలు అద్భుతం. అంత బాగా చేసింది.'ఆ ఆడియో విడుదల కార్యక్రమంలోనూ నేను ఒక్కటే చెప్పా.. నేను సినిమాలు తీసినంతకాలం సమంతను తీసుకుంటూనే ఉంటానన్నా. 30 ఏళ్లు వస్తే ఆ వయసుకు తగ్గపాత్ర.. 40 వస్తే ఆ ఏజ్‌కు సరిపోయే పాత్ర.. ఇలా ఆమెకు ఎప్పుడూ అవకాశమివ్వాలని అనుకున్నాను. ఈ చిత్రంలో లిప్‌లాక్ సీన్ కూడా కథకు అవసరం కాబట్టే పెట్టాం. సినిమాను కళాత్మక దృష్టితో చూడాలి. మరోలా చూడడం పద్ధతి కాదు. సందర్భం వచ్చినప్పుడు ఒక అమ్మాయి.. అబ్బాయి చేయిపట్టుకోవడం ఎంత ముఖ్యమో.. ముద్దు పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. 2018 మార్చి 30న 'రంగస్థలం' విడుదలైంది. ఇందులో నటించిన అందరికీ మైలురాయిగా నిలిచింది.

# ఎన్టీఆర్‌ను కలుసుకున్న విశ్వక్ సేన్



స్టార్ నటుడు ఎన్టీఆర్‌కు యువ హీరో మాస్‌కా దాస్ విశ్వక్ సేన్ అభిమాని అన్న విషయం తెలిసిందే. తారక్‌కు చిన్నప్పటినుంచే వీరాభిమాని అయిన విశ్వక్ సేన్.. తన సినిమాలతో మాస్ లో మంచి ఇమేజ్ ని సంపాదించుకుంటూ ముందుకు వెళ్తూనే, నందమూరి ఫ్యామిలీ ఆడియన్స్ అభిమానాన్ని కూడా అందుకుంటున్నారు. అయితే తాజాగా ఈ నటుడు ఎన్టీఆర్‌ను కలుసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలను విశ్వక్ సేన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. ఈ ఫొటోకు 'లవ్ యూ తారక్ అన్న' అంటూ రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్నాడు. రెండు భాగాలుగా తెరకుక్కుతున్న ఈ చిత్రంనుంచి మొదటి పార్ట్ దసరా కానుకగా 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. మరోవైపు విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమాలో నటిస్తుండగా ఈ చిత్రం ఏప్రిల్ 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

## అరువు తెచ్చుకున్న బీఆర్ఎస్ వాళ్లతో

# కాంగ్రెస్ కు గెలుపు సాధ్యమేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి బలమైన అభ్యర్థులే లేరా? ఇన్నాళ్లు కాంగ్రెస్ పార్టీ జెండా మోసి కేసులు ఎదుర్కొని జైలు పాలైన నాయకులు పనికిరాని వారయ్యారా? ఉదయం లేస్తే విమర్శలు చేసే భారత రాష్ట్ర సమితి లోని నాయకులే బలమైన వారిగా కాంగ్రెస్ పార్టీకి కనిపిస్తున్నారా? అంటే ఈ ప్రశ్నలకు అవును అనే సమాధానం వస్తుంది పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న రాజకీయాలు పై ఆరోపణలకు బలం చేకూర్చుతున్నాయి. ఉదాహరణకు చేవెళ్ల స్థానంలో అప్పటిదాకా ఉన్న కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టి భారత రాష్ట్ర సమితి నుంచి వచ్చిన సునీత మహేందర్ రెడ్డి కి టికెట్ కేటాయించారు. తర్వాత రంజిత్ రెడ్డి చేరగానే ఆయనకు చేవెళ్ల స్థానం అప్పగించి.. సునీతా మహేందర్ రెడ్డిని మల్కాజ్ గిరి పంపించారు. అటు సునీత, ఇటు రంజిత్ ఇద్దరు కూడా భారత రాష్ట్ర సమితి నుంచి వచ్చినవారే. ఇక వరంగల్ పార్లమెంటు స్థానానికి సంబంధించి ప్రకటించిన కడియం కావ్య కూడా భారత రాష్ట్ర సమితికి చెందినవారే. ఆమె తండ్రి కడియం శ్రీహరి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. ప్రస్తుతం స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆయనప్పటికీ తన కుమార్తె రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా ఆయన భారత రాష్ట్ర సమితిని వదిలిపెట్టి కాంగ్రెస్ లో చేరేందుకు నిర్ణయించుకున్నారు.

ఉదాహరణకు కడియం కావ్య తీసుకుంటే కడియం కావ్యను భారత రాష్ట్ర సమితి పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత పొన్నాల లక్ష్మయ్య వంటి వారు ముందుకు వచ్చారు. ఆమె తరఫున ప్రచారం చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ లోగానే కావ్యకు కాంగ్రెస్ పార్టీ బంపర్ ఆఫర్ ఇచ్చింది. వరంగల్ స్థానంలో అవకాశం ఇస్తామని ప్రకటించింది. దీంతో శ్రీహరి పునరాలోచనలో పడ్డారు. ఓడిపోయే పార్టీలో పోటీ చేసే కంటే గెలిచే పార్టీ ద్వారా తన బిడ్డ రాజకీయ ప్రవేశం చేస్తే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. ఒక రకంగా ఈ పరిణామం కడియం కావ్యకు మంచిదే. ఇది ఆమెకు లభించిన ఆయాచిత వరం. చాలా కాలం భారత రాష్ట్ర సమితిలో కొనసాగిన శ్రీహరి ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రధాన కారణం తన బిడ్డ రాజకీయ భవిష్యత్తు. అయితే ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీ బేలతనాన్ని సూచిస్తోంది. అధికారంలోకి వచ్చినప్పటికీ వరంగల్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ బలమైన అభ్యర్థిని నిలబెట్టలేని స్థితిలో కూరుకుపోయింది. అంతేకాదు వరంగల్ పార్లమెంట్ పరిధిలో కడియం శ్రీహరికి గట్టిపట్టు ఉందని కాంగ్రెస్ పార్టీ ఈ పరిణామం ద్వారా అంగీకరించినట్టయింది. ఇదే సమయంలో తెలంగాణలో భారత రాష్ట్ర సమితిని ఖాళీ చేసే ప్రక్రియలో అందులోని నాయకులకే ఆ పెత్తనం అప్పగించడం కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది నాయకులకు జీర్ణం కావడం లేదు. అంటే కాంగ్రెస్ పార్టీలో గెలిచే నాయకులు లేరా ఇన్నాళ్లు పార్టీ జెండా మోసిన వారు పోటీ చేయడానికి పనికిరారా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఆ పార్టీ బలం పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి తగ్గిపోయిందా అనే గుసగుసలు వినిపిస్తూనే ఉన్నాయి. మరి దీనికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదు. కీలక నాయకులు చేరికలపై స్పష్టమైన మాట మాట్లాడటం లేదు. రంజిత్ రెడ్డి, దానం నాగేందర్, సునీత మహేందర్ రెడ్డి, కడియం కావ్య వంటి వారు భారత రాష్ట్ర సమితి నుంచి వచ్చి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. నలుగురికి పిలిచి కాంగ్రెస్ టికెట్లు ఇవ్వడం అనేది రేవంత్ రెడ్డి సాధించిన విజయమా? లేక తనకు బలం లేదని ఒప్పుకోవడమా? సామాజిక శాస్త్రం ప్రకారం తాము బలంగా లేనప్పుడే ప్రత్యర్థులను బలహీనపరిచే మార్గాలను ఎన్నుకుంటారట.

వంద రోజుల క్రితం శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి బలం తగ్గిందా? ఇలాంటి పరిణామాలను ఎలా సమర్థించుకుంటారు? ఇప్పటివరకయితే నలుగురు భారత రాష్ట్ర సమితి నాయకులకు కాంగ్రెస్ ఎంపీ టికెట్లు ఇచ్చింది. మరి కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాలకు అయినా కాంగ్రెస్ పార్టీ తన సొంత నాయకులను నిలబెడుతుందా? లేకుంటే జంప్ జిలానిలకు ఇస్తుందా? ఏమో ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

# ఓజిలి లో పింఛన్ల కోసం పడిగాపులు

## వృద్ధులపై కనికరం మరిచిన పాలకులు



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చింది" అన్న చందంగా %ూ% ఎన్నికల కోడ్ వచ్చి ముసలి ప్రాణాలు తల్లడిల్లిపోయేలా చేసింది. ఎప్రిల్ నెల కాబట్టి పింఛను కాస్త నెమ్మదిగా 3వ తేదీన వస్తుందని, ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో ఎవరికివారే సచివాలయాలకు వెళ్లి పింఛన్లు తెచ్చుకోవాలని ముందుగానే అవ్వా తాతలకు సమాచారం ఇవ్వడంతో%ూ%. బుధవారం తెల్లవారుతుండగానే వృద్ధులంతా ఓజిలి మండలం సచివాలయాలకు చేరుకున్నారు.మండల కేంద్రంలోని స్థానిక సచివాలయం వద్ద పలువురు వృద్ధులు పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్నారు.ఈనెల మూడవ తేదీ వాలంటీర్లు కాకుండా సచివాలయ ఉద్యోగులే సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు ఉదయం నుండే పలువురు వృద్ధులు సచివాలయాల వద్ద పించన్ డబ్బుల కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు.

రెండో తేదీ రాత్రి వరకు బ్యాంకుల వద్ద ఎదురుచూసిన డబ్బులు రాలేదని బ్యాంకులో నుండి తమ చేతికి డబ్బులు రాగానే పింఛన్లు పంపిణీ చేస్తామని సచివాలయ ఉద్యోగులు అంటున్నారు.ప్రతిపక్షాలపై నెపం నెట్టడానికి ఉద్దేశపూర్వకంగానే పెన్షన్ పంపిణీ ఆలస్యం చేస్తున్నారంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతినెల 1వ తేదీ ఉదయం ఐదు గంటలకే ఇంటి వద్దనే పింఛన్ తీసుకునే వృద్ధులు వికలాంగులు ఏప్రిల్ నెల పింఛన్ తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల నుండి పింఛన్ డబ్బులు చేతికి అందిన తర్వాత పెన్షన్ పంపిణీ తేదీ నిర్ధారించి ఉంటే బాగుండేదని ఈ ఎండలకు పింఛన్ కోసం వచ్చిన పండుటాకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 10 గంటలు దాటినప్పటికీ సచివాలయాల తలుపులు తెరవలేదు.. కనీసం ఏమయ్యిందో చెప్పే దిక్కూ లేదు.. అక్కడే ముసలివారంతా కూర్చొని పడిగాపులు కాస్తున్నారు. నెత్తిపై మండుటెండ %ూ% గొంతు తడిపే దిక్కూ లేదు..! కొన్ని చోట్ల పింఛన్ సొమ్ము ఇంకా బ్యాంకుల్లో పడలేదు.. ఎప్పుడు సొమ్ము వస్తుందో తెలీదు.. అని చెబుతుండటంతో అసలు పింఛను వస్తుందో.. రాదో అనే సందిగ్ధంలో ఉసూరుమని వృద్ధులు కాళ్లనీడుస్తున్నారు. " ఎండలో అగచాట్లు పడుతున్నాం.. కనీసం ఒక్క మాట చెప్పే దిక్కూ లేదు.. " అంటూ ముసలివారు ఆవేదనతో మొరపెట్టుకుంటున్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన డిప్యూటీ డైరెక్టర్

## జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ లో లంచాలదే రాజ్యం
## ఏసీబీ ల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు
## పర్మిషన్ కు ఒక రేటు, అక్రమ అంతస్తులకు మరో రేటు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మెన్ నుండి సిసిపి వరకు అక్రమాల జోరు జరుగుతుంది. లంచాలు ఇవ్వనిదే ఈ విభాగంలో ఏ పని జరగదు అనేది అందరికీ తెలిసిన విషయమే. నియమ నిబంధనల పట్ల కఠినంగా వ్యవహరించవలసిన ఉన్నత అధికారులు సైతం లంచాలకు ఆశపడి ఏసీబీ వలలో చిక్కుతున్నారు. ఎక్కడ చూసిన ఏసీపీల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి కోట్ల రూపాయల దందా నల్లధనం గా చేతులు మారుతుంది అయిన ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుంది.

బిల్డింగ్ పర్మిషన్ కోసం రూ. 50 వేలు లంచం తీసుకుం టూ బుధవారం ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్. మాసబ్ ట్యాంక్ లో టౌన్ ప్లానింగ్ ఆఫీసులో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ జగన్మోహన్ ను జితేందర్ రెడ్డి అనే వ్యక్తి బిల్డింగ్ పర్మిషన్ కోసం కలిశాడు.

అయితే అందుకు రూ.75 వేల లంచం అడిగాడు జగ న్మోహన్. అంత ఇచ్చుకోలే నని జితేందర్ చెప్పడంతో రూ. 50 వేలు డిమాండ్ చేశాడు జగన్మోహన్. దీంతో నేరుగా జితేందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయిం చాడు. దీంతో పక్కా ప్లాన్ ప్రకారం జితేందర్ రెడ్డిని లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు బుధవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్ట నున్నారు.

### సెక్షన్ ఆఫీసర్లు, ఏసీపీ లపై నిఘా ఏది..

**జిహెచ్ఎంసి కార్యాలయంలో విధులు నిర్వహించే సెక్షన్ ఆఫీసర్లుజ్ ఏసీపీలు కనుసైగల్లో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలలో కోట్ల నల్లధనం వెనుకేసుకుంటున్నారు అధికారులు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంలో ఏసీపీలు ముందు ఉండడం కిందిస్థాయి సిబ్బందితో లంచాలు తీసుకుని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంతో నగరంలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అనేది బహిరంగ రహస్యమే. గత ప్రభుత్వం ఈ అక్రమ నిర్మాణాలను పెంచి పోషించింది. అందువలన ఇంత భారీ స్థాయిలో అవినీతి జరిగింది. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం ఈ అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిపై గట్టిగా నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.**

## ఛత్తీస్‌ఘఢ్ ఎన్‌కౌంటర్‌లో

# 13మంది నక్సల్స్ మృతి

- ఎన్‌కౌంటర్ ముగిసిందన్న భద్రతాబలగాలు



**బిజాపూర్ (ప్రశ్న న్యూస్):** ఛత్తీస్‌గఢ్ లోని బిజాపూర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ ఘటనలో మృతుల సంఖ్య 13కు చేరింది. భద్రతాదళాలకు, నక్సల్స్ మధ్య హోరాహోరీగా జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 13 మంది నక్సల్స్ హతమయ్యారు. పలువురు నక్సల్స్ గాయపడ్డారు. మంగళవారంనాడు మొదలైన ఈ ఎన్‌కౌంటర్ బుధవారంతో ముగిసిందని భద్రతా బలగాలు ఒక అధికారిక ప్రకటనలో తెలిపాయి. పలువురు నక్సల్స్ గాయపడినందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పాయి. బిజాపూర్ ఎన్‌కౌంటర్ వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ తెలియజేస్తూ, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లలో ఇతి పెద్ద విజయమని అన్నారు.గంగలూరులో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో వెయ్యి మందికి పైగా భద్రతా బలగాలు పాల్గొన్నట్టు చెప్పారు. ఏప్రిల్ 1, 2వ తేదీల్లో కొనసాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 13 మంది నక్సల్స్ హతమయ్యారని, వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పెద్ద సంఖ్యలో నక్సల్స్ గాయపడినట్టు సమాచారం ఉందన్నారు. ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్న ప్రాంతం నక్సల్స్‌కు సురక్షిత ప్రాంతంగా ఉందని, గత మూడు నెలల్లో కొత్తగా 16 భద్రతా శిబిరాలు ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. బలగాలు సుమారు 20 కిలోమీటర్ల మేర అడవులు, పర్వతాల మీదుగా బలగాలు ప్రయాణించి, నైట్ విజన్ బైనాక్యులర్లు, అధునాతన ఆయుధాలతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు. వెస్ట్ బస్తర్ డివిజన్ గంగలూర్ ఏరియా కమిటీకి చెందిన కంపెనీ-2 ఇచ్చిన సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టామని, నక్సలైట్ ఆర్గనైజేషన్‌లో నెంబర్ 2గా అత్యంత శక్తివంతమైన గ్రూప్‌ను బిజాపూర్ జిల్లాలో కనుగొన్నామని ఐజీ చెప్పారు. రెండు రాత్రుల పాటు జరిగిన ఈ ఆపరేషన్‌లో మంగళవారం వరకూ 10 మంది నక్సల్స్ మృతదేహాలను, బుధవారం ఉదయం మరో 3 మృతదేహాలను, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మృతులలో మహిళలు సైతం ఉన్నట్టు చెప్పారు.

# వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

- తిరువనంతపురంలో నామినేషన్ వేసిన శశిథరూర్
- ప్రజాస్వామ్య పరిరిణలో కలసి రావాలని రాహుల్ పిలుపు
- వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ




**తిరువనంతపురం (ప్రశ్న న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. అలాగే తిరువనంతపురం నుంచి కాంగ్రెస్ ప్రస్తుత ఎంపి శశిథరూర్ కూడా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ తిరిగి ఇదే నియోజవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. నామినేషన్ సందర్భంగా ఆయన సోదరి, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. వయనాడ్ నుంచి సీపీఐ అభ్యర్థిగా అన్నే రాజా, బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. అంతకుముందు వయనడా÷-÷-లో రాహుల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగేంత వరకూ తాను, 'ఇండియా' కూటమి సభ్యులంతా అవిశ్రాంత పోరాటం సాగిస్తామని రాహుల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. భరతమాత వాణిని అణిచివేసే విద్వేష, అవినీతి, అన్యాయ శక్తులపై జరుపుతున్న పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. నామినేషన్ వేయడానికి ముందు వయనాడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిపే పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజ్యాంగంపై దాడి జరుపుతున్న శక్తులెవరో ప్రజలందరికీ తెలుసునని బీజేపీపై విమర్శలు గుప్పించారు. హ్యూమన్-యానిమల్ కాన్‌ఫ్లిక్ట్‌తో సహా వయనాడ్ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలలా అందుబాటులో ఉంటానని, వయనాడ్ సమస్యలను ఇప్పటికే దేశం, ప్రపంచం దృష్టికి తెచ్చానని అన్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని, సీఎంకు లేఖలు సైతం రాశానని చెప్పారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ సమస్య అక్కడ్నించి ముందుకు కదలలేదన్నారు. అటు ఢిల్లీ, ఇటు కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడితే అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కారమవుతాయని సూచించారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల టామ్ అండ్ జెర్రీ గేమ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు టామ్ అండ్ జర్రీలా నాటకీయంగా కొట్లాడుతున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోదీ 10 ఏండ్ల పాలన అభివృద్ధిపై చర్చ లేకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, ధరణి, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ లాంటి పతాక శీర్షికలో వచ్చేలా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

2014 నుంచి 2023 వరకు ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు ఫోన్స్ ట్యాప్ చేయడం రిటైర్ పోలీస్ అధికారి చేసినవన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశం ఇది అని పేర్కొన్నారు. 2018, 2019 జరిగిన ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బయటకు వస్తున్నాయన్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారాన్నే రేపుతోంది. దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కంటే ఈ కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగిస్తే మంచిదని బిజెపి సూచిస్తోంది. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన ఎంపీ లక్ష్మణ్...' ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లోనే కాకుండా అంతకు ముందు జరిగిన ఉపఎన్నికల్లో కూడా ట్యాపింగ్ జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. అన్నింటిపై సమగ్ర దర్యాప్తు చేయకుండా కావాల్సిన వాళ్లను తప్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. నిందితుల అందరిపై ఒకే విధంగా దృష్టి పెట్టడం లేదు. అందుకే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మేం కోరుతున్నాం. టామ్ అండ్ జెర్రీ మాదిరిగా కొట్టకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్గ ÷ట్‌పై ప్రజలకు నమ్మకం లేదన్నారు. రేవంత్ రెడ్డికి ఈ కేసుపై చిత్త శుద్ధి ఉంటే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ చాలా ఆరోపణలు చేసిందని దేనిపై కూడా ఇంత వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పుడు కూడా ఎన్నికల కోసం ఇరుపార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588